పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# 'కరప్షన్' కట్టడాలు..?

# @దుండిగల్ 'సిఎంసి'..?

**టౌన్‌ప్లానింగ్‌లో వసూల్ రాజాలు..? ఇక్కడ చర్యలే ఉండవు..?**

**"ఎస్‌టిఎఫ్" టీమ్ చర్యలు కొనసాగేనా..?**

**విధుల్లో పారదర్శకత లేని యంత్రాంగం..?**

- ఈ అక్రమ నిర్మాణాలకు..! 'ఎస్‌టిఎఫ్' ఎప్పుడు వర్తిస్తుందో..?
- దుండిగల్ సర్కిల్‌లో "చట్టాలు గిట్టాలు జాన్తా నై"..! నేతల సిఫార్సులకే జై జై..!
- అధికారపార్టీ నేతల హవా..! దీపం ఉన్నప్పుడే- ఇల్లు చక్కబెట్టుకోవడం..?
- నేతల సిఫార్సుల పేరిట..! ఆదాయ వనరులకే అధికారుల ప్రాముఖ్యత..?
- చట్టాలను నిద్రపుచ్చి..! ప్రమాదకర అక్రమ కట్టడాలకు టౌన్‌ప్లానింగ్ ప్రాధాన్యత..!
- అక్రమ కట్టడాలకు 80 శాతం అధికారపార్టీ నేతల సిఫార్సులేనట..
- ఆ 20 శాతం మాత్రం చర్యలెందుకని సిఎంసి నుండి అనధికారిక ఆదేశాలు..?
- ఈ తాజా సంచలన ఆరోపణలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..?
- సిఎంసి కమిషనర్ 'ఎస్‌టిఎఫ్' టీమ్ నియామకం అంతా ఉత్తుత్తిదేనా..?


తాజా టిఫిన్స్ పక్కన గత జనవరి 28న ఏసిపి సీజ్‌చేసిన ఫైల్‌ఫొటో..




- 'ఎస్‌టీఎఫ్'కు రాజకీయ సిఫార్సులే చెక్‌మేటా..?
- ఈ చట్టాలు కొందరికేనా..? సిఫార్సులు ఉన్నవారికి మినహాయింపా..?
- టీజీ-బీపాస్ నిబంధనలను ఉల్లంఘించినా చర్యలేవి డీసీ సారూ..?
- ఏసీపీ--టీపీఎస్ అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..? ముడుపులేనా..?
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ ఉందా..? లేకుండా సాధ్యమేనా..?
- సీఎంసీ ఎస్‌టీఎఫ్ టీమ్ చర్యలు ఎంపిక చేసిన భవనాలకే పరిమితమా..?
- సాధారణ ప్రజలకు ఒక న్యాయం.. సిఫార్సుదారులుంటే మరో న్యాయమా..?
- అక్రమాలను కూల్చాల్సిన, అధికార యంత్రాంగం, కాపలా కాస్తోందా..?

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపడానికే, 'ఎస్‌టిఎఫ్' టీమ్ ఫామ్ చేసిన సిఎంసి కమిషనర్, కొందరి ప్రమాదకర అక్రమ కట్టడాల విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారు..? చట్టం అందరికీ సమానమే అయితే ఈ మినహాయింపులు ఎవరి కోసం..? ఎందుకోసం..? నిబంధనలు ఉల్లంఘించిన అక్రమ నిర్మాణాలపై, డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం..! చట్టాలను ధిక్కరించి, అక్రమార్కులకు సహకరిస్తున్నా, సంబంధిత పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల పట్ల, సిఎంసి కమిషనర్ ఇంత నిర్లక్ష్యం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటి..? 80 శాతం అధికారపార్టీ నాయకుల సిఫార్సులేనట, అక్రమ నిర్మాణాలపై చర్యలకు దూరం ఉండమని ఆదేశాలు నిజమేనా..? అన్న ప్రశ్నలే తీవ్రంగా తలెత్తుతున్నాయి.. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని ఈ అక్రమ నిర్మాణాలకు, 'స్పెషల్ టాస్క్ ఫోర్స్' చర్యలు వర్తించవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. అధికారపార్టీ నేతల సిఫార్సులతో నిర్మితమవుతున్న ఈ ప్రమాదకర కట్టడాలపై యంత్రాంగం ఉదాసీనత వెనుక, అసలు మర్మమేమిటి..? ముడుపులు పుచ్చుకుని వదిలేస్తున్నారా..? అన్న విమర్శలే వినిపిస్తున్నాయి.. ఈ వ్యవహారంలో "ఎస్‌టిఎఫ్" ఏర్పాటు చేసిన సిఎంసి కమిషనర్ సరైన నిర్ణయం తీసుకుంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 2:




-4లో

తాజా టిఫిన్స్ పక్కన, కూల్చేసిన అక్రమ నిర్మాణం.. ఏసిపి- టిపిఎస్ సౌజన్యంతో..?

---

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రెవెన్యూ 'బోర్డ్' తొలగింపు.. 'మైసా' మాయేనా..?

-6లో

**అడ్డంగా కందకం తవ్వుతాం..! క్రిమినల్ కేసులు పెడతాం:తహశీల్దార్ రాజేష్..!**




# బాచుపల్లి 'బిన్' చెరువులో..!

# అక్రమ నిర్మాణం...!

-5లో

బిన్ చెరువులో జూన్ 21న ఇలా.. పనుల పురోగతి..

- కబ్జాను అధికారికంగా నిర్ధారించి.. 8 నెలల క్రితమే చర్యలకు లేఖ..!
- గత జూన్‌లో నిజాంపేట్ సిఎంసి అధికారులు సీజ్‌చేసి తాళం వేశారు..
- సీల్ తొలగించి యధేచ్ఛగా పనులు చేస్తున్నా, చర్యలేవి డిప్యూటీ కమిషనర్..?

# ‘కరప్షన్’ కట్టడాలు..? @ దుండిగల్ ‘సిఎంసి’..?



బహుదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా, కూల్చేసిన తర్వాత ఇలా..

- 3 పేజి తరువాయి

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్–59 పట్టణ ప్రణాళికా విభాగంలో, పోటాపోటీగా అవినీతి బాగోతం పతాక స్థాయికి చేరుకుందని, సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. విషయాన్ని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా “బెల్లం కొట్టిన రాయిలా” మౌనం వహించడంపై, తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. “తిలాపాపం తలాపిడికెడు”గా పంచుకు తింటున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి.. టౌన్‌ప్లానింగ్ అధికారులు, నేతల సిఫార్సుల పేరుతో, విధులు అడ్డుపెట్టుకుని, అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. నర్సాపూర్ హైవేకు, తాజా టిఫిన్స్ పక్కన ఓ అక్రమ కట్టడాన్ని, స్వయంగా, ఏసిపి శ్రీనివాస్ దగ్గరుండి ‘సీల్’ వేసిన అనంతరం కూల్చేసినప్పటికీ, ప్రస్తుతం కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మితం కావడానికి.. కారణం..? ప్రస్తుతం అద్దెకు సిద్దగా ఉన్న ఈ అక్రమ కట్టడంలో ఎవరివాటా ఎంతో, సిఎంసి కమిషనరే తేల్చాలి.. మరో దారుణం నిరంజన్ కాలనీలో “రెండు పర్మిషన్‌లు...! ఒకే కమర్షియల్ కాంప్లెక్స్‌గా పనులు వేగవంతం, అదనంగా అక్రమ సెల్లార్‌తో, నిర్మిస్తున్న ఈ ప్రమాదకర భవనానికి అధికారపార్టీ నేత సిఫార్సులు ఉన్నాయని, అనధికారిక సమాచారం.. ఈ నేతల సిఫార్సుల మాటున..! సంబంధిత అధికారుల అక్రమ కట్టడాల దందా “మూడు పూవులు ఆరు కాయలు”గా విరాజిల్లుతోందని పలువురు వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు..!





టెక్ మహీంద్రా ఎదురుగా కూల్చేసిన అక్రమ నిర్మాణం.. ఫైల్‌ఫొటో..



పోలీస్ స్టేషన్ సమీపంలో, టిపిఎస్ సౌజన్యంతో, అక్రమ సెల్లార్, 2 పర్మిషన్‌లు, ఒకటే నిర్మాణం..

## 2026 మే 12న కూల్చేసి సెటిల్మెంట్‌లు..?

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 62/1–ఎ, కాకతీయ లేఅవుట్‌లో షేక్ తింగిరి అజాముద్దీన్ నిర్మాణం నిబంధనలు ఉల్లంఘించిన అక్రమ నిర్మాణం వ్యవహారంలో ఓ ముగ్గురు అధికారులకు భారీగా ముడుపులు ముట్టినట్లు సమాచారం.. సంబంధిత నిర్మాణం “కింద పార్కింగ్, 2 అంతస్తులకు పర్మిషన్ పొందిన, షేక్ తింగిరి అజాముద్దీన్, అదనంగా 3 అంతస్తుల నిర్మాణం తోపాటు, పార్కింగ్ స్థలంలో గదులు నిర్మించాడు.. సెట్‌బ్యాకులు జీరో చేశాడు.. ఈ అక్రమ నిర్మాణాన్ని 2026 మే 12న ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా కూల్చేశారు.. ఇంతవరకు బాగానే ఉంది.. అయితే ఓ అధికారపార్టీ నాయకుడు, సిఫార్సుల తోపాటు, దగ్గరుండి సెటిల్మెంట్‌లు చేసినట్టు వినికిడి.. అందుకే మరుసటి రోజే పనులు యధావిధిగా కొనసాగించినా, చర్యలు తీసుకోకుండా, తీసుకున్న లంచాలకు న్యాయం చేశారని పలువురు వ్యంగ్యారోపణలు చేస్తున్నారు..

## పిస్తాహౌస్ సమీపంలో, మరో అక్రమ సెల్లార్..

గండిమైసమ్మ సమీపంలో పిస్తాహౌస్ పక్కన, దొమ్మర పోచంపల్లికి వెళ్ళే 100 ఫీట్ల దారి నుండి, 200 ఫీట్ల నర్సాపూర్ రహదారికి, రెండు రోడ్ల నడుమ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సెల్లార్ తవ్వకాల సమయంలో, ‘2026 ఏప్రిల్ 2’న టిపిఎస్ ముఖేష్ సింగ్ సందర్శించారు.. దాదాపు నెలరోజులకు పైగా పనులు నిలిపివేశారు.. ఆతర్వాత, బేరం కుదిరిన వెంటనే, దర్జాగా పనులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.. రెసిడెన్షియల్ పర్మిషన్‌తో అక్రమ సెల్లార్ తవ్వకాలతో, పక్కనే ఉన్న పాత భవనానికి ఆనుకుని నిర్మిస్తుంటే..! ఏసిపి–టిపిఎస్ మౌనం వహించడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ముడుపులు పుచ్చుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు తలెత్తుతున్నాయి..

## టెక్ మహీంద్రా ఎదురుగా అక్రమమే..!

దుండిగల్ సర్కిల్–59 సిఎంసి పరిధి బహదూర్‌పల్లి గ్రామం, కాకతీయ లేఅవుట్ (టెక్ మహీంద్రా ఎదురుగా), సర్వే నెం. 62/1–ఏ, ప్లాట్ నెం.106లో నివాస భవన నిర్మాణానికి అధికారిక అనుమతి మంజూరైంది.. షేక్ తింగిరి అజాముద్దీన్ పేరుతో ఫైల్ నెం. 021189/DUND/00254/IABP/2025, కాగా.. పర్మిట్ నెం. 0341/DUND/IABP/2025 కింద, తేదీ: 26–11–2025న అనుమతులు మంజూరు చేశారు.. మొత్తం 185.76 చ.మీ. స్థలంలో, రోడ్డు ప్రభావిత విస్తీర్ణం 11.61 చ.మీ. మినహాయించి, 174.15 చ.మీ. నికర స్థలంలో నిర్మాణానికి అనుమతి ఇచ్చారు.. భవనం స్టిల్ట్ (పార్కింగ్) + 2 పై అంతస్తులు,.. సెట్‌బ్యాకులు, ముందువైపు 1.5 మీటర్లు., వెనుక 1.0 మీ., ఇరువైపులా 1.0 మీ. సెట్‌బ్యాక్‌లు పాటించాలని అనుమతి పత్రంలో పేర్కొన్నారు.. నిబంధనలు, వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్ జారీ చేసినట్లు పర్మిట్‌లో వెల్లడించారు..

## పియస్ సమీపంలోనూ.. రెండు పర్మిషన్‌లతోనే..!

దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల బరితెగింపుతో మరో రెండు అక్రమ నిర్మాణాలు అధికారుల అండతో దర్జాగా నిర్మిస్తున్నారు.. పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ మార్వాడి అక్రమ నిర్మాణం వెనుక, టిపిఎస్ ముఖేష్ కనుసన్నల్లోనే నిర్మిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. సదరు నిర్మాణ దారుడు, రెండు అనుమతులు తీసుకుని, ఒకటే కమర్షియల్ భవనం నిర్మిస్తున్నాడు.. సర్కిల్ కార్యాలయానికి దగ్గరలోనే నిర్మాణానికి, అధికరులే అండగా ఉన్నట్లు తెలుస్తుంది.. ముడుపులు ముట్టే వరకు పనులు నిలిపివేసిన అధికారులు, ఆతర్వాత బేరం కురగానే, దర్జాగా నిరాటంకంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి..

## తాజా టిఫిన్స్ పక్కన, అధికారుల చేతివాటమే..?

నర్సాపూర్ హైవేకు, తాజా టిఫిన్స్, పెట్రోల్ బంకు నడుమ భారీ అక్రమ నిర్మాణం వ్యవహారంలోనూ ఏసిపి శ్రీనివాస్ హస్తం ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. అందుకు బలమైన కారణం కూడస లేకపోలేదు.. “స్టిల్ట్‌ం2” రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకున్న నిర్మాణ దారులు.. అక్రమ సెల్లార్‌తో పాటు, అదనపు అంతస్తులు నిర్మి.. 2026 జనవరి 28న దుండిగల్ సర్కిల్–59 టౌన్‌ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ అట్టహాసంగా సీజ్ చేశారు.. ఆయన ఘనకార్యం ఫొటోషూట్ ఆధారాలు ఉన్నాయి.. ఓ అధికారపార్టీ నాయకునికే ముడుపులు రాలేదో, అధికారులకే మామూళ్ళు ముట్టలేదో తెలియదు కానీ..! 2026 మార్చి 26న పెట్రోల్ బంకువైపు జేసిబితో 4 రంధ్రాలు చేశారు.. పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి.. సదరు బిల్డర్ నుండి రూ.లక్షల్లో ముట్టగానే, పనులు యధావిధిగా కొనసాగాయని, స్థానికులు ఆరోపిస్తున్నారు.. ప్రస్తుతం నిర్మాణం కమర్షియల్ కాంప్లెక్స్‌గా పూర్తి చేసి అద్దెకు ఇవ్వబడును అన్న బోర్డులు భవనానికి పెట్టడంపై దుండిగల్ డిప్యూటీ కమిషనర్ తేల్చాలి..

## అనుమతుల మంజూరు ఇలా..?

దుండిగల్ సర్కిల్–59 సిఎంసి బహుదూర్‌పల్లి గ్రామం, నిరంజన్ కాలనీలోని ఈ వివాదాస్పద నిర్మాణం వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గండిమైసమ్మ సమీపంలోని 10వ వార్డులో బహుదూర్‌పల్లి సర్వే నంబర్–60లోని ప్లాట్ నంబర్లు 90, 91లకు వేర్వేరుగా మంజూరైన 2 రెసిడెన్షియల్ బిల్డింగ్ పర్మిషన్‌లను కలిపి, నిబంధనలకు విరుద్ధంగా భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు..

అధికారిక రికార్డుల ప్రకారం..

లావణ్య పేరుతో ఫైల్ నెంబర్ 013564/DUND/00157/IABP/2025, పర్మిట్ నెంబర్: 0094/DUND/ IABP/2025, తేదీ 30–08–2025న, ‘235 గజాల’ ప్లాట్ నెంబర్–90కు స్టిల్ట్ ఫర్ పార్కింగ్ + 2 అంతస్తుల రెసిడెన్షియల్ భవనం నిర్మించేందుకు ఇన్‌స్టాంట్ అప్రూవల్ బిల్డింగ్ పర్మిషన్ (ఐఏబిపి) మంజూరైంది..

జనార్ధన్ రెడ్డి పేరుతో మరొకటి..

ఫైల్ నెంబర్: 013555/DUND/00156/ IABP/2025, పర్మిట్ నెంబర్ 0095/ DUND/IABP/2025, తేదీ 30–08–2025న ప్లాట్ నెంబర్–91లోని ‘354 గజాల’ స్థలానికి స్టిల్ట్ ఫర్ పార్కింగ్ ం రెండు అంతస్తుల రెసిడెన్షియల్ భవనం నిర్మించేందుకు ప్రత్యేక అనుమతి జారీ చేశారు... ఇంతవరకు అనుమతుల ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరం కనిపించకపోయినా, ప్రస్తుతం ఈ రెండు ప్లాట్లను ఒకే యూనిట్‌గా మార్చి, నర్సాపూర్ 200 అడుగుల జాతీయ రహదారికి ఆనుకుని భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కొనసాగుతుండటం, అధికారుల చేతివాటాన్ని ప్రదర్శిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ అంశంపై పలుమార్లు ‘పెన్ పవర్’ దినపత్రికలో కథనాలు వెలువడినప్పటికీ, సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది..

## వేరు వేరు పర్మిషన్‌లతో.. ఒక్కటే కమర్షియల్ కాంప్లెక్స్..

నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ వినియోగానికి మంజూరైన రెండు వేర్వేరు పర్మిషన్‌లను కలిపి, ఒకటే కమర్షియల్ నిర్మాణం చేపట్టకూడదు.. టీజీ–బీపాస్ నిబంధనలు ఉల్లంఘించి, ఈ రెండు అనుమతులు కలిపి, 200 అడుగుల వెడల్పుతో ఉన్న నర్సాపూర్ జాతీయ రహదారిపై ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని పలుమార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ..! అధికారుల చర్యలు లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ముఖ్యంగా దుండిగల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉండగా, ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. డిప్యూటీ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ విభాగంలో, ‘ఏసీపీ–టీపీఎస్’ స్థాయి అధికారులు ఈ వ్యవహారాన్ని ఎందుకు పట్టించుకోలేదని స్థానికులు నిలదీస్తున్నారు..”రెసిడెన్షియల్ పర్మిషన్”లు... కమర్షియల్ కాంప్లెక్స్‌గా ఎలా మారుతున్నాయి.?”, “అక్రమ కట్టడాల నియంత్రణ ఇదేనా..?”, “టీజీ–బీపాస్ చట్టం అమలు ఎక్కడ..?” సిఎంసి కమిషనర్ ఏర్పాటు చేసిన “ఎస్‌టిఎఫ్” టీమ్‌ను నీరుగారుస్తున్నారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ఈ నిబంధనల ఉల్లంఘన వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..



2026 ఏప్రిల్ 2న, టిపిఎస్ సందర్శించిన నాటి ఫొటో..





టిపిఎస్ గ్రీన్ సిగ్నల్స్‌తో అక్రమ సెల్లార్ నిర్మాణ దశలో..

బిన్ చెరువులో జూన్ 21న ఇలా.. పనుల పురోగతి..






# బాచుపల్లి 'బిన్' చెరువులో..!

# అక్రమ నిర్మాణం..!

- కబ్జాను అధికారికంగా నిర్ధారించి.. 8 నెలల క్రితమే చర్యలకు లేఖ..!
- గత జూన్‌లో నిజాంపేట్ సిఎంసి అధికారులు సీజ్‌చేసి తాళం వేశారు..
- సీల్ తొలగించి యధేచ్ఛగా పనులు చేస్తున్నా, చర్యలేవి డిప్యూటీ కమిషనర్..?

అధికారుల పర్యవేక్షణ లేమితో, మట్టి నింపి చదును చేస్తున్న దృశ్యం.. మే 9న..





పనులు నిలిపివేసి, సీల్ వేసిన విలువేది.. పనులు యధాతధం..





- కరప్షన్ 'చెత్త'తో పేరుకు పోయిన ఆఫీసులు.. చర్యల ప్రస్తావనే శూన్యం..?
- మొక్కుబడిగా లేఖ రాసి, చేతులు దులుపుకున్న నీటిపారుదల శాఖ..
- హోదాలు చూసుకుని మురిసి పోయే అధికారులూ..!విధుల్లో హుందాతనం ఏది..?

ఆదివారం పనులు చేస్తున్న భవన నిర్మాణ కూలీలు.. ప్రస్తుత ఫోటో..




- Lr.No. EE/Irrg Divn No.1/HYD/DB/ DEE-T/JTO-12026-27/4196, 31-01-2026తో అధికారిక లేఖ..!
- Ref: Lr.No.DEE/ISD No.3/Medchal /2026/951, తేదీ: 12-01-2026..
- బిన్ చెరువు, 30 మీటర్ల బఫర్ జోన్‌లో నిర్మాణం జరిగినట్లు అధికారికంగా నిర్ధారణ.
- పనులు వెంటనే నిలిపివేయాలని, పర్మిషన్ రద్దుచేసి, చర్యలకు సిఎంసికి,హైడ్రాకు లేఖ.



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From,
Sri V. Vidyasuman, B.Tech.,
Executive Engineer, I&CADD.,
Irrigation Division No.1,
Red Hills, Hyderabad.

To,
The Commissioner,
Hyderabad Disaster Response and Asset Protection Agency,
6th and 7th Floors, Buddha Bhavan,
Secunderabad-03.

The Zonal Commissioner,
Kukatpally Zone.

Lr.No. EE/Irrg Divn No.1/HYD/DB/DEE-T/ JTO-12026-27/4196 Dt.23.01.2026.

Madam/Sir,

Sub:- I&CAD Department - Nizampet Circle - Illegal construction of building and compound wall within the FTL / Buffer Zone of Bin Cheruvu, near Bachupally Village, Bachupally Mandal - Request to stop work and revoke permissions, if any - Reg.

Ref: Lr.No.DEE/ISD No.3/medchal/2026/951 dated 12.01.2026.

*****

With reference to the subject cited above, it is to submit that a complaint was received through a phone call on 09.01.2026 regarding illegal construction of a building and compound wall within the Full Tank Level (FTL) / buffer zone of Bin Cheruvu, near Bachupally Village, Bachupally Mandal. In complaince of the same, the site was inspected on the same day by the Deputy Executive Engineer, Irrigation sub-Division No.3 along with the concerned field staff and reported as follows:

The Bin Cheruvu is a preliminary notified tank bearing Lake ID No. 2821, having a Full Tank Level (FTL) submergence area of about 33.281 acres. Since the FTL area exceeds 10 hectares, a 30.00-metre buffer zone around the tank is mandatory, as per G.O. Ms. No.168, MA & UD Department, dated 07.04.2012.

It was further reported that construction activities are being taken up in the vicinity of Bin Cheruvu. On physical verification and assessment of geo-coordinates using a hand-held GPS, it was conclusively established that RCC footing works of a building and construction of a compound wall have been carried out and are continuing within the FTL as well as within the stipulated 30.00-metre buffer zone of Bin Cheruvu.

Further, the FTL and buffer zone contours have been tampered by dumping and levelling of soil, thereby altering the natural profile, storage capacity, and hydrology of the tank and its buffer area. Google extract maps indicating the FTL boundary, buffer zone, and extent of encroachment are enclosed herewith for ready reference.

As per provisions of the Telangana Irrigation Act, 1357 Fasli, any construction, encroachment, or activity that alters, obstructs, or damages a notified water body or its components, including the FTL and buffer zone, is illegal and punishable.

In view of the above, The Commissioner, Hyderabad Disaster Response and Asset Protection Agency & zonal commissioner is hereby requested to immediately stop the ongoing construction activities within the FTL and buffer zone of Bin Cheruvu, at an early date to safeguard the water bodies & it is also requested to revoke any permissions, if issued, for the said constructions and ensure that no permissions are granted in future for any development activity in the vicinity of water bodies without obtaining prior clarification / NOC from the Irrigation Department.It is requested to remove the encroachments in the FTL/Buffer area at an early date to safeguard the water bodies.

Encl: Google extract copy

Yours faithfully,
Sd/-
Executive Engineer,
Irrigation Division No.1,
Hyderabad.

Copy to the Deputy Executive Engineer, I&CADD., Irrigation Sub Division No.3 Medchal for information.

Executive Engineer, 22/1/26
Irrigation Division No.1,
Hyderabad.

చెరువులో అక్రమ కట్టడం నిర్ధారించి, హైడ్రాకు, జీహెచ్ఎంసికి, నీటిపారుదల శాఖ రాసిన లేఖ..

- బాచుపల్లి లేక్ఐడి నెం.2821 పెద్దచెరువు (బిన్)లో అక్రమ నిర్మాణం..
- దర్జాగా పనులు కొనసాగుతున్నా పట్టించుకునే అధికారులు ఎక్కడ..?
- నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌కు, హైడ్రా కమిషనర్‌కు ఈ ఏడాది జనవరిలోనే లేఖ..
- ఇంతకు ముందున్న టౌన్‌ప్లానింగ్ అధికారి, గతంలో నోటీసులు ఇచ్చామని వెల్లడి..
- ప్రస్తుత పట్టణ ప్రణాళిక అధికారుల తీరుపై.. అక్రమ నిర్మాణాలే చెపుతాయి..!
- అనుమతులు లేకపోయినా, అక్రమ కట్టడాలు ప్రోత్సహించడం సర్వసాధారణం..
- ఆక్రమణ ఏదైనా..! చర్యలు తీసుకోకుండా ముడుపులే లక్ష్యంగా విధుల నిర్వహణ..?
- ఇరిగేషన్, రెవెన్యూ, సిఎంసి నిర్లక్ష్యంతో చెరువులు కనుమరుగు..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 2:** రాజ్యాంగ సూత్రాలను అనుసరిస్తూనే.. ప్రభుత్వ ఆస్తులను అక్రమార్కులకు కట్టబెట్టేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఓవైపు భూగర్భజలాలు అడుగంటి, 3 శాతం మాత్రమే నీటి వనరులు ఉన్నాయనే ఆందోళన చెందుతున్నారు..! హైదరాబాద్‌కు నీటి సంక్షోభం రాబోతుందని, కేంద్ర జలశక్తి నుండి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, నీటిపారుదల శాఖ నిర్లక్ష్యం వహిస్తుంది.. రెవెన్యూ, సిఎంసి శాఖల సమన్వయంతో, తక్షణ చర్యలు చేపట్టాల్సిన ఇరిగేషన్ అధికారులు.. దాదాపు 'ఎనిమిది' నెలలుగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. వెంటనే పనులు నిలిపివేయాలి, అనుమతులు జారీ చేస్తే రద్దు చేసి, బఫర్ జోన్ ఆక్రమణలు తొలగించాలని, ఈ ఏడాది '23 జనవరి 2026'న హైడ్రాకు, నీటిపారుదల శాఖ లేఖ రాసినప్పటికీ, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.. తెలంగాణ స్వా రాష్ట్ర సాధనతో, ప్రజల బాగోగులు దేవుడెరుగు..! రాజకీయ నాయకులు, అధికారులు కుమ్మక్కై, బాధ్యతలు విస్మరించి, విధులు గతితప్పి, అక్రమార్జనకు బరితెగించడం బాధాకరం.. చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూములు ఇలా బహిరంగ ఆక్రమణలకు గురవుతుంటే, చోద్యం చూస్తున్నారు.. హైడ్రా, 'సిఎంసి'కి నీటిపారుదల శాఖ లేఖ జారీచేసి దాదాపు ఎనిమిది నెలలు గడిచినా.. చర్యలు లేకపోవడంతో, అక్రమార్కులు దర్జాగా నిర్మాణ పనులు సాగుతున్నాయి..

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్-58, బాచుపల్లి గ్రామ పరిధిలోని 'బిన్' చెరువు (లేక్ఐడి నెం.2821) ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) 30 మీటర్ల చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారికంగా గుర్తించింది.. ఈ నేపథ్యంలో నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయడం తోపాటు, ఇప్పటికే ఏవైనా అనుమతులు జారీ చేసి ఉంటే వాటిని రద్దు చేయాలని కోరుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నెం.1, హైదరాబాద్ Lr.No. EE/Irrg Divn No.1/HYD/DB/DEE-T/JTO-12026-27/4196, తేదీ: 31-01-2026 ద్వారా హైడ్రా కమిషనర్, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు(అప్పటికీ ఇంకా సిఎంసి లేదు) అధికారిక లేఖ పంపారు.. ఈ లేఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెం.3, మెడ్చల్ పంపిన Lr.No. DEE/ISD No.3/Medchal/2026/951, తేదీ: 12-01-2026 నివేదిక ఆధారంగా లేఖను జారీ చేశారు..

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, నిజాంపేట్ సర్కిల్-58 టౌన్‌ప్లానింగ్ అధికారులకు చట్టాలంటే విలువ లేకుండా పోయింది.. బాచుపల్లి బిన్ చెరువులో ఈ అక్రమ నిర్మాణంపై రెండు నోటీసులు ఇచ్చిన అధికారులు, టిజి-బిపాస్ చట్టప్రకారం సీల్ వేశారు.. గేటుకు తాళం వేసి, అట్టహాసంగా సీజింగ్ బ్యానర్ కూడా పెట్టారు.. అయినప్పటికీ చాపకింద నీరులా కొద్దికొద్దిగా పనులు చేస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణ దారునిపై చర్యలేవి..? మూడు శాఖల అధికారులు నిద్రావస్థలో ఉన్నారా..? అధికారలకి తెలియకుండా పనులు చేపడితే, మీరు విధుల్లో దేనికి..? ముడుపులు పుచ్చుకుని సహకరించడానికి, చెరువులు ఎవరి తాతల ఆస్తులుగా భావిస్తున్నారు..? అన్న ప్రశ్నలే తలెత్తుతున్నాయి.. అయినా నిజాంపేట్, దుండిగల్ సర్కిల్‌లకు ప్రత్యేకంగా చెప్పేది ఏముంది..! అంతా కలెక్షన్ కింగ్‌లేనని ఆరోపణలకు బలం చేర్చుతున్నారు.. నిజాంపేట్ రుద్ర కన్‌స్ట్రక్షన్ సీల్ తొలగింపు ఒక ఉదాహరణ.. బిన్ చెరువులో సీల్ తొలగించి దర్జాగా పనులు.. దుండిగల్‌లో ఏసిపి-టిపిఎస్ నిర్వాకంపై నేటి పెన్ పవర్ దినపత్రికలో ప్రత్యేక కథనం చూడవచ్చు.. అంతా అక్రమార్కులకు జై కొట్టడమే వేరే ఏముంది..

## నోటిఫైడ్ చెరువులో అక్రమ నిర్మాణంగా నిర్ధారణ..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి, బాచుపల్లి లేక్ఐడి నెం.2821 బిన్ చెరువు(పెద్దచెరువు) ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణ పనులుపై, ఈ ఏడాది '2026 జనవరి 9'న సంబంధిత శాఖకు ఫిర్యాదు అందడంతో అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.. హ్యాండ్‌హెల్డ్ జిపిఎస్ సాయంతో నిర్వహించిన సర్వేలో, ఆర్‌సీసీ భవనం పునాదులు, ప్రహరీ గోడ నిర్మాణం మొత్తం, చెరువు ఎఫ్‌టీఎల్, 30 మీటర్ల బఫర్ జోన్‌లోనే జరుగుతున్నట్లు నిర్ధారించారు.. బిన్ చెరువు 33.281 ఎకరాల ఎఫ్‌టిఎల్ విస్తీర్ణం కలిగిన నోటిఫైడ్ చెరువని, జి.ఓ.ఎం.ఎస్. నెం.168, తేదీ 07-04-2012 ప్రకారం 10 హెక్టార్లకు పైబడిన చెరువులకు, బఫర్ జోన్ తప్పనిసరి 30 మీటర్లు వర్తిస్తుందని, లేఖలో పేర్కొన్నారు.. అంతేకాకుండా చెరువు పరిధిలో మట్టి నింపడం, భూమిని చదును చేయడం వల్ల సహజ జలప్రవాహానికి ఆటంకం ఏర్పడడం తోపాటు, చెరువు నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోందని లేఖలో హెచ్చరించారు.. ఇందుకు సంబంధించిన జిపిఎస్, గూగుల్ మ్యాప్ ఆధారాలను కూడా నివేదికకు జత చేశారు.. తెలంగాణ ఇరిగేషన్ చట్టం, 1357 ఫస్లీ నిబంధనలను ఉల్లంఘించి, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలు, ఆక్రమణలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. వెంటనే నిర్మాణాలు నిలిపివేసి, అనుమతులు రద్దు చేయడం తోపాటు, ఆక్రమణలను తొలగించి చెరువును పరిరక్షించాలని హైడ్రా, జీహెచ్ఎంసీ(సిఎంసి) అధికారులను ఆదేశించారు..

# రెవెన్యూ 'బోర్డ్' తొలగింపు.. 'మైసా' మాయేనా..?




## అడ్డంగా కందకం తవ్వుతాం..! క్రిమినల్ కేసులు పెడతాం:తహశీల్దార్ రాజేష్..!

- పేట్ బషీరాబాద్ సర్వే నెం.23 ప్రభుత్వ భూమి 2 ఎకరాలు..
- మైసా కన్‌స్ట్రక్షన్ సంస్థ అప్రోచ్ రోడ్డుకు యత్నం..
- గత జూన్ 24న చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్..
- స్పందించిన తహశీల్దార్ రాజేష్ జూన్ 25న ఫెన్సింగ్ వేసి, హెచ్చరిక బోర్డు..
- ప్రస్తుతం రెవెన్యూ పెట్టిన బోర్డును, ఫెన్సింగ్ తొలగించిన అక్రమార్కులు..
- ఎమ్మార్వో రాజేష్ దృష్టికి తీసుకెళ్ళగా, క్రిమినల్ కేసులు పెడాతమని వెల్లడి..
- రోడ్డుకు అడ్డంగా కందకం తవ్వుతామన్న తహశీల్దార్..




గత జూన్ 25న ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు, జాలి ఫెన్సింగ్ ఏర్పాటు.. ఫైల్‌ఫొటో..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 2:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, పేట్ బషీర్‌బాద్ సర్వే నెంబర్ 23 ప్రభుత్వ భూమిలో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే, ట్రాఫిక్ డీసీపీ కార్యాలయాన్ని నిర్మించారు.. ఇప్పుడు నీతులు మాట్లాడే కొందరు నాయకులు, ప్రభుత్వ కార్యాలయం అనికూడా చూడకుండా, అక్రమార్కులకు కట్టబెట్టేందుకు, నిర్దాక్షిణ్యంగా కూల్చేసిన ఘనత బీఆర్ఎస్ పాలకులకే దక్కుతుందని ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. రూ.కోట్లు విలువైన ప్రభుత్వ భూమిలో "మైసా నిర్మాణ సంస్థకు" అప్రోచ్ రోడ్డు వేయడానికి నాటి పాలకులు పోలీస్ కార్యాలయం కూడా కూల్చడానికి వెనుకాడలేదు.. సంబంధిత రెండు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమి వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది..దీంతో గత జూన్ 25న, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ రాజేష్ ఆదేశానుసారం, రెవెన్యూ అధికారులు, ఫెన్సింగ్ తోపాటు, ప్రభుత్వ హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు.. అయితే ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు, రెవెన్యూ హెచ్చరిక బోర్డు, ఫెన్సింగ్ తొలగించడం తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనపై బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో రక్షించాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేశారు..

హెచ్చరిక బోర్డు, ఫెన్సింగ్ తొలగించిన దృశ్యం.. ప్రస్తుత ఫొటో..



### క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం: తహశీల్దార్ రాజేష్..

తాజా పరిణామాల నేపథ్యంలో ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డు తొలగింపుపై తీవ్రంగా స్పందించిన తహశీల్దార్ రాజేష్, బాధ్యులెవరైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి రక్షణ కోసం అవసరమైతే అక్రమ రహదారికి అడ్డంగా కందకం తవ్వి రాకపోకలు నిలిపివేస్తామని, ఫెన్సింగ్‌ను తిరిగి ఏర్పాటు చేసి ఆక్రమణలను అడ్డుకుంటామని వెల్లడించారు.. ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడినా.. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన రక్షణ చర్యలను ధ్వంసం చేసినా, సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. పేట్ బషీర్‌బాద్ సర్వే నెంబర్--23 ప్రభుత్వ భూమి వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ తీసుకోబోయే తదుపరి చర్యలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది..







# కారు నడిపిన మైనర్ బాలుడు.. నిండు ప్రాణం బలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ మైనర్ కారు నడిపి.. నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాడు. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్మికనగర్‌లో ఇవాళ ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు సోదరులు తీవ్రంగా గాయపడగా.. అందులో రాజ్‌కుమార్ (60) చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న ఏడు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన మైనర్ బాలుడు.. స్థానిక ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు. అతడి స్నేహితుడు నవాజ్ అద్దెకు తీసుకున్న కారును.. కార్మికనగర్‌లో శుభ్రం చేసిన తర్వాత తాళాలు అందులోనే ఉంచి వెళ్లిపోయాడు.కారు నడిపేందుకు మైనర్ బాలుడు ప్రయత్నించాడు. డ్రైవింగ్‌లో అనుభవం లేకపోవడంతో.. కారు అదుపుతప్పి రోడ్డుపై నిలిపిన ఏడు బైకులను ఢీ కొట్టింది. ఆ తర్వాత ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కార్మికనగర్‌కు చెందిన రాజ్‌కుమార్ (60), అతడి సోదరుడు ప్రభాకర్ (55)కి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి.. వారిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ మృతి చెందారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.



# అంతర్జాతీయ కరాటే పోటీల్లో చలకుర్తి చిన్నారుల ప్రతిభ

**మూడు బంగారు, మూడు రజత పతకాలు కైవసం**

**ఎల్బీనగర్, పెన్ పవర్, ఆగస్టు 2:** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట లక్ష్మీ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన 2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్--2026లో నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన చిన్నారులు విశేష ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. పాతనబోయిన సుదీక్ష కటాస్ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో రజత పతకం సాధించి ప్రతిభ చాటారు. అలాగే పాతనబోయిన విహాస్ కటాస్, కుమితే విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో రెండు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. మరో క్రీడాకారుడు పాణ్యం వైభవ్ కటా, కుమితే విభాగాల్లో రెండు రజత పతకాలు సాధించి తన ప్రతిభను నిరూపించాడు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్‌లో మెళకువలు నేర్పిస్తూ నిరంతరం ప్రోత్సహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతున్న తమ కోచ్ మహేష్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విజేతలను పలువురు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు



అవార్డులతో చిన్నారులు

## దర్గా ఉరుసు ఉత్సవాలకు వేళాయె



ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

**గార్ల, పెన్ పవర్, ఆగస్టు 2:** గార్ల మండల కేంద్ర సమీపంలోని రజాలి బేగ్ దర్గా వద్ద గంధం, దీపారాధన ఉర్సు ఉత్సవాలు ఈనెల 5 6 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నామని దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ రహీంఖాన్ మహమ్మద్ షబ్బీర్ ఖాన్ ఆదివారం తెలిపారు. మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భక్తులు జిల్లా నుంచే గాక వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలిరానున్నారని అనారోగ్యంతో బాధపడేవారు దర్గాలో మూడు రోజులు నిద్ర చేస్తే నయం అవుతాయనేది భక్తుల నమ్మకం. అన్నారు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని, చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్గా ప్రత్యేక ఆశీస్సులు పొందాలన్నారు.

## ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా పెద్ద పొంగు నరేష్



నియామక పత్రాన్ని అందుకుంటున్న పెద్ద పొంగు నరేష్

**ఖమ్మం , పెన్ పవర్ ఆగస్టు 2 :** ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా పొన్నెకల్లు గ్రామ ఉపసర్పంచ్ పెద్దపుంగు నరేష్ నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ సమక్షంలో ఖమ్మం రూరల్ మండల ఉప సర్పంచ్ ల ఆధ్వర్యంలో అరెంపుల గ్రామంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...


ఉప సర్పంచ్‌ల డిమాండ్లు ను తెలియజేస్తూఅన్ని రకాల పంచాయతీ నిధుల విత్‌డ్రాయల్స్ కేంద్ర, రాష్ట్ర నిధులు, స్థానిక పన్నులు పై ఉప సర్పంచ్‌ల ఉమ్మడి సంతక అధికారం ఎలాంటి కోత లేకుండా కొనసాగాలని కోరారు. ఉప సర్పంచ్‌గా గెలిచిన వార్డుతో పాటు, గ్రామంలోని కొన్ని ప్రత్యేక పనుల కోసం ఉప సర్పంచ్‌కు విడిగా కొంత బడ్జెట్ కేటాయించాలని, సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య అధికారాల విభజనపై పంచాయతీరాజ్ శాఖ మరింత స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలి, ప్రోటోకాల్ పాటించాలి, ప్రభుత్వ అధికారికంగా వేసే శిలాఫలకాలపై ఉపసర్పంచ్ పేరు కూడా ఉండాలని డిమాండ్ చేశారు. అలాగే గౌరవ వేతనాన్ని 5వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానంతరం ఖమ్మం రూరల్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచ్ ల ఫోరం ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు పెద్దపొంగు నరేష్, పొన్నేకల్లు గ్రామం వారితో పాటు మండల కార్యవర్గం కమిటీగా ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీను తీర్దాల గ్రామం, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని విజయలక్ష్మి చింతపల్లి గ్రామం, ఉపాధ్యక్షులు షేక్ దావూద్ అరెంపుల గ్రామం,ఉపాధ్యక్షులు బానోత్ పోలీ ఆరేకోడు తండ,సహాయ కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు పోలిశెట్టి గూడెం గ్రామం, సహాయ కార్యదర్శి చల్లా లక్ష్మణ్ పోలిపల్లి గ్రామం, కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికీ హృదయపూర్వక అభినందనలు. ఖమ్మం రూరల్ మండలంలోని

వివిధ గ్రామాల నుండి విచ్చేసిన గౌరవ ఉప సర్పంచ్ లు, మండల కమిటీకి ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూగ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర అత్యంత కీలకమైనది. మన నాయకత్వంలో మండలంలోని ఉప సర్పంచ్ సమస్యల పరిష్కారానికి, గ్రామ పంచాయతీల బలోపేతానికి ఈ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఉప సర్పంచులు అందరూ ఐక్యంగా పోరాడుతామని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, బోరబండ, యూసుఫ్‌గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, దోమలగూడ, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయ్యింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, మాన్‌సూన్ టీమ్స్ రంగంలోకి దిగాయి. రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాయి.




# కమ్యూనిజం అజరామరం



సమావేశంలో పాల్గొన్న నేతలు



జెండాను ఎగురవేస్తున్న నేతలు

**ఖమ్మం, పెన్ పవర్, ఆగస్టు2:**
సిపిఐ పార్టీ 100 ఏండ్ల చరిత్రలో అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడుతూ అజరామరంగా కొనసాగుతోందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలోని ముత్తగూడెం లోని అనుముల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల సిపిఐ శిక్షణా తరగతులను నిర్వహించారు. తొలుత ముత్తగూడెంలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టులకు అధికారంతో అవసరం లేదని బూర్జువా పార్టీలకు మాత్రమే అధికారం కావాలన్నారు. ఆ పార్టీలు అధికారం ఉన్నప్పుడు కనిపిస్తాయని అధికారం పోయిన తర్వాతికి కాలగర్భంలో కలిసిపోతాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు హక్కులు సాధించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇందులో ప్రధానంగా హక్కులు సాధించడంలో ప్రజల పక్షాన చట్టసభల్లో గల మెత్తెందుకు ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. కానీ డబ్బు ప్రభావం పెరగడంతో కమ్యూనిస్టులు బలహీనపడ్డారని, కార్పొరేట్ శక్తులు బలపడి దేశాన్ని దోచుకుంటున్నాయన్నారు. అలాగే మతం ముసుగులో మోడీ ప్రజల మధ్య అవాంతరాలను సృష్టిస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. తామెప్పుడు మతంపై విమర్శలు చేయలేదని కేవలం కుల మత ఆంతర్యాలు లేని సమ సమాజ రూపాన చందాలని మాత్రమే కోరామన్నారు. మరి శ్రీరాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ తన హయాంలోనే నిర్మితమైన అయోధ్యలో 14 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. వారికి మతం దేవుళ్ళ పట్ల ఎటువంటి ప్రేమ లేదని కేవలం అధికారకాంక్షం మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఆవశ్యకత పెరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకుని నడిపిస్తున్న ట్రంప్ కూడా కమ్యూనిస్టు భూతం ప్రపంచాన్ని ఆవహించబోతుందని పేర్కొన్నాడన్నారు. అలాగే ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమ సాధాంతం విద్యార్థులు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే స్లొగన్స్ తోనే ముందుకు సాగారన్నారు. అలా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు పోరాడారన్నారు. ఈ సందర్భంలో ఇంట్లో తల్లిదండ్రులతో ఒక్క చంప దెబ్బతిని వారు పోలీసులతో లాటి దెబ్బలు తిని ఎదురథడ్డి నిలబడ్డారన్నారు. కమ్యూనిస్టులు కూడా ఆ పోరాట పటిమ అవసరమని దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయుడిగా భాగం హేమంతరావు ప్రిన్సిపాల్ గా సిద్ధినేని కర్ణ కుమార్ వైస్ ప్రిన్సిపల్ గా ఉన్నం రంగారావు చెరుకుపల్లి భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సింగ్ నరసింహారావు, ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు, లింగా వెంకటనారాయణ, సురేందర్, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య , బూర నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, 28, 32 వార్డుల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆషాడం మైసమ్మ బోనాలు



పూజలు చేస్తున్న కాలనీవాసులు



ఉత్సవాల్లో పాల్గొన్న కాలనీవాసులు

**ఖమ్మం, పెన్ పవర్, ఆగస్టు 2:**
ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీ సాయి బృందావన్ కాలనీలో ఆదివారం ఆషాడం మైసమ్మ బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని, శివసత్తుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ నిర్వహించిన భారీ ఊరేగింపు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. జై మైసమ్మ తల్లి నినాదాలతో కాలనీ అంతా మారుమోగింది. అనంతరం కాలనీ ప్రవేశ ద్వారం వద్ద వెలసిన మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు బోనాలు సమర్పించారు. నైవేద్యాలు సమర్పించడంతో పాటు సంప్రదాయం ప్రకారం జంతు బలి ఇచ్చి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ బోనాల వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సిపిఐ కౌన్సిలర్ దండి శ్రీజలోకేష్ బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గుణగంటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సురభి సాయి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు ఏ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి, జంపాల కిరణ్, మహిళలు, యువకులు, చిన్నారులు, సిపిఐ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్, పెన్ పవర్, ఆగస్టు 2:** మద్ది కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట లక్ష్మీ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2026 పోటీలకు టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలలో భాగంగా విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, సీనియర్ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, నాయకులు నరేష్ గుప్త, జహంగీర్ బాబా గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వేణు గౌడ్, బాలకృష్ణ, మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మధుయాష్కి గౌడ్



పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటును అందజేస్తున్న మధుయాష్కి గౌడ్

# చంద్రబాబు సీక్రెట్ అదే.. పిఠాపురం వర్మ విషయంలో బయటపెట్టిన సీఎం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి పోతుంటాయి.. కానీ నాయకులకు, అధిష్టానానికి మధ్య ఉండే మానవతా సంబంధాలే పార్టీని చిరకాలం నిలబెడతాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ విషయంలో అధికార టీడీపీకి ప్రత్యేకమైన చరిత్ర ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నేతల పనితీరుతోపాటు వ్యక్తిగత క్రమశిక్షణను అనుక్షణం పర్యవేక్షించడం తెలుగుదేశం పార్టీకి మాత్రమే ప్రత్యేకం అంటున్నారు. ఈ విషయంలో కార్యకర్త నుంచి అధినేత వరకు ఎవరైనా ఒకటే అంటున్నారు. ఇదే సమయంలో నాయకులతో వ్యక్తిగత అనుబంధంపై కూడా పార్టీ పెద్దలు ఎక్కువ ఫోకస్ చేస్తుంటారని అంటున్నారు. దీంతో టీడీపీలో ప్రతి నేత కూడా పార్టీ తన సొంత ఆస్తిగా భావిస్తారని చెబుతున్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా తనకు ఎదురైన మాజీ ఎమ్మెల్యే వర్మను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారని చెబుతున్నారు. అంతేకాకుండా ఇద్దరూ కలిసి నవ్వుతూ ఫొటోలకు ఫోజు ఇచ్చారు. పార్టీకి చెందిన నేతలతో అధినేత ఇలా ఫొటోలు దిగడం సాధారణమే అయినప్పటికి మాజీ ఎమ్మెల్యే వర్మ విషయంలో మాత్రం చాలా ప్రత్యేకంగానే చూడాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోసం తన ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ రెండేళ్లుగా నామినేటెడ్ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. 2019 ఎన్నికల తర్వాత పిఠాపురంలో తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడానికి వర్మ తీవ్రంగా కష్టపడ్డారు. చాలా వరకు డబ్బు కూడా ఖర్చుపెట్టారు. ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానంటే మాజీ ఎమ్మెల్యే వర్మ తన సీటును త్యాగం చేశారు. ఈ సమయంలో ఆయనకు నామినేటెడ్ పదవి ఇస్తామని అధిష్టానంతోపాటు జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కూడా హామీ ఇచ్చారు. ఇక ఎన్నికల్లో పవన్ గెలిచిన తర్వాత సీన్ మారిపోయింది. ఎన్నికలు ముగిసి రెండేళ్లు అవుతుండగా, పిఠాపురంలో జనసేన–టీడీపీ సంబంధాలు దెబ్బతిన్నాయని అంటున్నారు. ఇరుపార్టీల నేతలు ఎవరికి వారు మనుగడ కోసం సొంతంగా పనిచేయడంతో కూటమి ఐక్యతపై అనేక అనుమానాలు తలెత్తాయి.

అయితే, ఈ పరిస్థితిపై ఆందోళన చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వర్మను పార్టీ పదవి నుంచి తప్పించింది. సహజంగా ఇటువంటి పరిస్థితి ఎదురైతే ఏ నేత అయినా అవమానకరంగా భావిస్తారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ, మాజీ ఎమ్మెల్యే వర్మ మాత్రం తనను పక్కన పెట్టిన అధిష్టానం చర్యతో బాధపడినప్పటికీ అది తమ పార్టీ అంతర్గత విషయంగా సర్దుకుపోయారు. దీంతోనే అధిష్టానం కూడా ఆయన విషయంలో తీవ్ర తర్జనభర్జనకు గురవుతోందని అంటున్నారు. ఇందుకే మాజీ ఎమ్మెల్యే వర్మ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సానుకూలంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం సందర్భంగా చాలా మంది నేతలు వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్యే వర్మను మాత్రం ప్రత్యేకంగా పలకరించి తన ఆత్మీయతను సీఎం ప్రదర్శించారని చెబుతున్నారు. ఈ చర్య వర్మ ఒక్కరికే కాకుండా తెలుగుదేశం పార్టీలో మానవ విలువలకు ఇచ్చే గౌరవంగా చెబుతున్నారు. కూటమి పటిష్టంగా ఉన్న ఈ దిశలో ఉప ముఖ్యమంత్రితో రాజకీయ బంధం కోరుకుంటూనే వర్మను దూరం చేసుకోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రదర్శిస్తున్న రాజకీయ, వ్యక్తిగత అనుబంధాలు హాట్ టాపిక్ అవుతున్నాయని అంటున్నారు.

# పదవుల ఎఫెక్ట్: ఆశావహులు.. అదుపు తప్పుతున్నారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ధిక్కార స్వరం వినిపిస్తున్నారా? స్థానికంగా తన హవాను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అంటే.. అవుననే సమాధానమే టీడీపీ వర్గాల్లో వినిపిస్తోంది. కాకినాడ పోర్టును విస్తరించే పనులకు ఆయన సుముఖంగానే ఉన్నా.. పార్టీ పరంగా ఆయన వ్యవహరించడం లేదనే టాక్ వినిపిస్తోంది. కాకినాడ పోర్టకు కోన పోర్టుగా పేరు పెట్టాలన్నది యనమల డిమాండ్. అయితే.. ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న. పైగా ఎవరికీ లేని ఈ డిమాండ్ విషయంలో యనమల స్థానికతను పురిగొల్పుతున్నారు. పోర్టుకు అవసరమైన భూములు ఇస్తోంది కోనసీమ ప్రాంత రైతులని, కాబట్టి.. పోర్టుకు కోన పేరు పెట్టాలన్నది యనమల సూచన. ఇదే ఇప్పుడు డిమాండ్‌గా మారుతోంది. ఈ నెల 20లోగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని కోన పోర్టుగా పేరు నిర్ధారించాలని.. లేకపోతే, ప్రజల ఆకాంక్షల మేరకు తాను కూడా వ్యవహరిస్తానని చెప్పు కొచ్చారు. ఈ వ్యవహారంపై ఆయన ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు.



ఇక్కడితో కూడా ఆగకుండా.. తాజాగా స్థానికులతో భేటీ కావడం మరింత ఆసక్తిగా మారింది. కోన సీమ రైతు ల నుంచి భూములు తీసుకుంటున్నారని, అలాంటప్పుడు కాకినాడ పోర్టు అని పేరు ఎందుకని ఆయన చెబుతున్నారు. అయితే.. వాస్తవానికి.. భూములు తీసుకున్నంత మాత్రాన అదే పేరును ఉంచాలని ఏమీ లేదు. ఈ విషయం తెలిసినప్పటికీ.. యనమల మాత్రం తన దారి తనదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. స్థానికంగా ఇది పెద్ద ఉద్యమంగా మారాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్టు తెలుస్తోంది.

**ప్రాధాన్యం కొరవడడంతోనే..**

ఇటు పార్టీలోను, అటు ప్రభుత్వంలోనూ యనమల ప్రాధాన్యం ఒకప్పుడు ఉన్నట్టుగా ఇప్పుడు లేదు. గతంలో తిప్పిన చక్రం.. ఇప్పుడు మూలబడినట్టుగా ఆయన పరిస్థితి మారిపోయింది. ఎమ్మెల్సీగా రిటైరైన తర్వాత.. రాజ్యసభ ఆశించారు. లేదా గవర్నర్ గిరీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ రెండు చేజారుతున్నా యి. పైగా తన ముందు రాజకీయాల్లోకి వచ్చిన వారికి పదవులు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ తనను పూర్తిగా పక్కన పెడుతోందని గ్రహిస్తున్న ఆయన.. ఇలా.. కీలక విషయాలపై ఫోకస్ చేశారని రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మాట.

# కరెంటు స్తంభాలు ఉండవు.. తీగలు అసలే కనిపించవు!
# దేశంలోనే తొలి 'పోల్-ఫ్రీ' నగరంగా అమరావతి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతి పనులు చకచకగా సాగుతున్నాయి. 2028 నాటికి రాజధాని తొలిదశ పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రస్తుతం రాజధానికి రాజమార్గమైన సీడ్ యాక్సెస్ రోడ్డుతోపాటు అంతర్గత రహదారుల నిర్మాణాలు శరవేగంగా చేస్తున్నారు. ఇదే సమయంలో ఐకానిక్ టవర్స్ నిర్మాణాలు, ఇతర ప్రభుత్వ భవనాల పనులు పరుగులు తీయిస్తున్నాయి. అయితే వీటికి సమాంతరంగా అమరావతికి అంతర్జాతీయ స్థాయి నగరంలో తీర్చిదిద్దేలా ప్రభుత్వం పోల్ ఫ్రీ కేపిటల్ గా మార్చుతోంది. దేశంలో ఏ ఇతర నగరాల్లో లేనట్లు భూగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా అమరావతికి ఒక అధునాతన నగరంగా ప్రభుత్వం నిర్మిస్తోంది. మన దేశంలోని ఏ నగరంలో చూసినా కళ్లకు కనిపించే ఒకే ఒక సాధారణ దృశ్యం రోడ్ల వెంబడి వేలాడే విద్యుత్ తీగలు, ఇంటర్నెట్ కేబుల్స్, ప్రమాదకరమైన కరెంట్ పోల్స్. అయితే రాజధాని అమరావతిలో ఇలాంటి దృశ్యాలు కనిపించకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తోందని చెబుతున్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 'పోల్–ఫ్రీ'), ఓవర్ హెడ్ కేబుల్స్–రహిత నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని ప్రభుత్వ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇది భవిష్యత్ తరాల కోసం తలపెట్టిన ఒక అద్భుతమైన అర్బన్ ఇంజనీరింగ్ విప్లవంగా చెబుతున్నారు. దేశంలోని నగరాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో విద్యుత్ అంతరాయాలు, వర్షాకాలంలో మునిగిపోయే రహదారులు, ప్రతిసారీ కేబుల్స్, పైప్‌లైన్ల కోసం రోడ్లను తవ్వడం వంటివి ప్రధానమైనవి. ఈ సమస్యలన్నింటికీ అమరావతి మాస్టర్ ప్లాన్ అత్యంత శాశ్వతమైన, శాస్త్రీయమైన పరిష్కారాన్ని చూపుతోందని అంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో సింగపూర్, టోక్యో, దుబాయ్ వంటి నగరాలు అనుసరిస్తున్న అత్యాధునిక మౌలిక వసతుల విధానాన్ని అమరావతిలో అమలు చేస్తున్నారు. ముఖ్యంగా నగర సౌందర్యానికి ఎటువంటి భంగం కలగకుండా, పర్యావరణ హితంగా, అత్యంత సురక్షితమైన వాతావరణంలో ఈ రాజధాని నిర్మాణం సాగుతోంది.



**పోల్–ఫ్రీ, అండర్‌గ్రౌండ్ యుటిలిటీస్ ప్రత్యేకతలు**

సాధారణ నగరాల్లో విద్యుత్ సరఫరా, టెలిఫోన్, ఇంటర్నెట్ కేబుల్స్ అన్నీ రోడ్ల వెంట పెద్ద పెద్ద పోల్స్ మీద వేలాడుతూ ఉంటాయి. దీనివల్ల నగర సౌందర్యమే కాకుండా, ఈదురు గాలులు, తుఫానులు వచ్చినప్పుడు విద్యుత్ వ్యవస్థ క్షణాల్లో అస్తవ్యస్తమవుతుంది. కానీ అమరావతిలో ఈ సమస్య తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. అత్యుత్తమ అండర్‌గ్రౌండ్ టెక్నాలజీని వాడుతున్నారు.

తుఫానులు, ఈదురుగాలులు, భారీ వర్షాల వల్ల విద్యుత్ అంతరాయం కలగకుండా హై–టెన్షన్ పవర్ లైన్స్ సహా అన్ని విద్యుత్ కేబుల్స్‌ను భూగర్భంలో అత్యంత పటిష్టంగా అమర్చుతున్నారు. రోడ్ల పక్కన డ్రైనేజీ కాలువలకు ఆనుకుని సుమారు 700 కి.మీ. మేర భూగర్భ డక్ట్‌లను నిర్మిస్తున్నారు. ఇందులో విద్యుత్, టెలిఫోన్, ఇంటర్నెట్, గ్యాస్ పైప్‌లైన్లు అన్నీ ఒకే వ్యవస్థలో భూమిలో ఉంటాయి. ఏదైనా కొత్త కేబుల్ వేయాలన్నా లేదా రిపేర్ చేయాలన్నా మళ్లీ రోడ్లు తవ్వాల్సిన అవసరం లేకుండా ప్రత్యేకమైన వాకింగ్ టన్నెల్స్, డక్ట్‌ల ద్వారా ఇంజనీర్లు నేరుగా లోపలికి వెళ్లి పనులు చేసుకునేలా రూపకల్పన చేశారు.

**బ్లూ–గ్రీన్ కాన్సెప్ట్, డిజాస్టర్–ప్రూఫ్ టెక్నాలజీ**

అమరావతి మాస్టర్ ప్లాన్ పూర్తిగా బ్లూ–గ్రీన్ కాన్సెప్ట్ ఆధారంగా రూపొందించారు. కృష్ణా నది తీరాన రూపుదిద్దుకుంటున్న ఈ రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు, నీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. నగరంలో ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు ఉన్నాయి. నగరంలో వర్షపు నీరు ఎక్కడా నిలవకుండా అత్యాధునిక స్టార్మ్‌వాటర్ డ్రైన్స్, తాగునీటి సరఫరా కోసం 24/7 పైప్‌లైన్లు, రీ–యూజ్డ్ వాటర్ లైన్లు, అత్యాధునిక సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. దీనివల్ల అమరావతి కేవలం అందమైన నగరంగానే కాకుండా, ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకునే 'డిజాస్టర్–ప్రూఫ్' రాజధానిగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల భాగస్వామ్యంతో రూ. 11,467 కోట్ల భారీ నిధులతో ఈ మౌలిక వసతుల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఏపీసీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విద్యుత్ పోల్స్ లేని, తీగల చిక్కులు లేని, పచ్చని చెట్లతో, అండర్‌గ్రౌండ్ టెక్నాలజీతో రూపుదిద్దుకుంటున్న అమరావతి దేశ భవిష్యత్ పట్టణాభివృద్ధికి ఒక సరికొత్త దిశానిర్దేశంగా వ్యాఖ్యానిస్తున్నారు. దశాబ్దాల తరబడి మన దేశం ఎదుర్కొంటున్న నగర నిర్మాణ సవాళ్లకు సమాధానం చెబుతూ, గ్లోబల్ సిటీగా అమరావతి రూపాంతరం చెందుతుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# మొక్కే కదా అని వదిలేయలేదు.. భోగాపురంలో వైరల్ వీడియో



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ను శనివారం ఘనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక వేడుకకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకే వేదికపైకి వస్తున్నారన్న వార్తతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. అంచనాలను మించి సుమారు మూడు లక్షల మందికి పైగా జనం ఈ సభకు హాజరు కావడంతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. అంగరంగ వైభవంగా సాగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది.అయితే, ఈ కార్యక్రమం విజయవంతం కావడమే కాకుండా, సభ ముగిసిన తర్వాత చోటుచేసుకున్న ఓ ఘటన ఇప్పుడు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకల కంటే కూడా, అక్కడ జరిగిన ఒక సరదా సంఘటనకు సంబంధించిన వీడియోలు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. సభ ముగిసి నాయకులు, ప్రముఖులు వెనుదిరిగిన వెంటనే, సభా ప్రాంగణంలోనూ, ఎయిర్‌పోర్ట్ ప్రవేశ మార్గంలోనూ సుందరీకరణ కోసం ప్రత్యేకంగా అమర్చిన అలంకరణ మొక్కలను కొందరు సభికులు పీక్కుని మరీ ఇళ్లకు తరలించుకుపోయారు. లక్షలాదిగా వచ్చిన జనప్రవాహంలో కొందరు ఉత్సాహంతోనో, లేదా ఈ చారిత్రాత్మక జ్ఞాపకంగా తమతో పాటు తీసుకెళ్లాలన్న సరదాతోనో అక్కడి మొక్కలను కుండీలతో సహా ఎత్తుకెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఇందుకు సంబంధించిన దృశ్యాలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. విమానాశ్రయం ప్రారంభోత్సవ విశేషాలు, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ప్రసంగాల కంటే ఈ మొక్కల ఎపిసోడ్‌పైనే నెటిజన్లు ఎక్కువగా చర్చించుకుంటున్నారు. కొందరు దీనిని సరదాగా కొట్టిపారేస్తుంటే, మరికొందరు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై సోషల్ మీడియా వేదికగా భిన్నమైన కామెంట్లు పెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ, దశాబ్దాల కల అయిన భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం అభివృద్ధి పరంగా ఎంత ప్రాధాన్యత సంతరించుకుందో, ఈ మొక్కల ఎపిసోడ్‌తో సోషల్ మీడియాలో అంతకుమించి వైరల్ అయ్యి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.కొత్త విమానాశ్రయం ప్రారంభంతో ఈ ప్రాంతం అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతుందని అందరూ సంతోషం వ్యక్తులతో మురిసిపోతున్న వేళ, ఈ తరహా చిన్నచిన్న దృశ్యాలు సోషల్ మీడియాలో కేవలం సరదా చర్చలకే పరిమితమయ్యాయి. అభివృద్ధి సంబరాల నడుమ ఇలాంటి యాదృచ్ఛిక ఘటనలు పండుగ వాతావరణంలో చిన్న సరదా జ్ఞాపకాలుగా నిలుస్తుంటాయని, వీటిని కేవలం సరదా కోణంలోనే చూడాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి పర్వంతో పాటు, ఈ సరదా ఘటన కూడా ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఒక విశేషంగా నిలిచింది.

# ఉత్తరాంధ్రా ఫోకస్... కూటమికి ప్లస్ అవుతుందా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాంధ్రా జిల్లాలలో 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి స్వీప్ చేసి పారేసింది. అరకు పాడేరు తప్ప అన్ని సీట్లు టీడీపీ కూటమి పరం అయ్యాయి. 2029 ఎన్నికల్లో ఇదే ఊపు కొనసాగించాలని కూటమి చూస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తరాంధ్రా మీద ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అన్ని రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు అక్కడే చేపడుతున్నారు. ఇప్పటికే ప్రపంచంలోనే టాప్ రేంజిలో ఉన్న గూగుల్ డేటా సెంటర్ ని విశాఖలో ఏర్పాటు చేయించిన చంద్రబాబు కొద్ది నెలల క్రితం దాని శంకుస్థాపనను ఘనంగా నిర్వహించారు. 2028 నాటికి గూగుల్ తన ఆపరేషన్స్ ని స్టార్ట్ చేయనుంది. కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర సాయానికి భరోసా ఇచ్చారు.

**మిట్టల్ స్టీల్ ప్లాంట్ తో :**

ఇక అనకాపల్లి జిల్లాలో ఏకంగా లక్షా నలభై వేల కోట్ల రూపాయలతో రెండు దశలలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ రానుంది. దానికి కూడా చంద్రబాబు కేంద్ర మంత్రి కుమారస్వామితో కలసి శంకుస్థాపన చేశారు. తొలిదశ ఆపరేషన్స్ 2028లో మొదలవుతాయని చెబుతున్నారు. ఆ విధంగా డెడ్ లైన్ విధించి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రకాలైన అనుమతులు మంజూరు చేశారు. ఇక ఇదే జిల్లాలో బల్క్ డ్రగ్ పార్క్ రానుంది. అలాగే ఇతర పరిశ్రమలు కూడా అనకాపల్లి జిల్లా చుట్టు పక్కల వస్తున్నాయి. విశాఖ జిల్లాలో చూస్తే అనేక ఐటీ కంపెనీలు తరలి వస్తున్నాయి. అదే విధంగా మరిన్ని డేటా సెంటర్లు కూడా విశాఖ విజయనగరం జిల్లాలలో ఏర్పాటుకు సిద్ధపడుతున్నాయి. ఇప్పటికే భోగాపురం వద్ద అదానీ డేటా సెంటర్ కి కూడా రంగం సిద్ధం అయింది.

**శ్రీకాకుళంలో సైతం :**

ఇంకో వైపు చూస్తే శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు కూడా 2028 నాటికి ఆపరేషన్స్ కి సిద్ధంగా ఉంది. అలాగే ఇక్కడే పలాస నియోజకవర్గంలో కార్గో ఎయిర్ పోర్టుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం దానికి సంబంధించి పూర్వ రంగం సిద్ధం అవుతోంది. భోగాపురం ఎయిర్ పోర్టు విజయనగరంలో అంగరంగ వైభవంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం అయింది. రానున్న రోజులలో అంటే వరసగా 2028 లలో అనేక పరిశ్రమలు ఉత్తరాంధ్రాలో ప్రారంభం కానున్నాయి అని అంటున్నారు.

**కూటమికి సానుకూలంగా :**

ఇదిలా ఉంటే ఉమ్మడి విశాఖ జిల్లా కూటమికి ఈ రోజుకీ కంచుకోటగా ఉంది. అక్కడ అభివృద్ధి జరుగుతున్న తీరు పట్ల జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లి పరిసరాలలో అయితే ఎన్నడూ చూడని విధంగా ప్రగతి ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. దాంతో విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలో సైతం కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత ఈ ప్రాజెక్టుల వల్ల రానుంది అని ఆయా పార్టీల నాయకులు బలంగా నమ్ముతున్నారు. చంద్రబాబు సైతం ప్రతీ శంకుస్థాపనను ప్రతీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్తరాంధ్రా అభివృద్ధి తమ ప్రాధాన్యత అని ఆయన గట్టిగా చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి కూటమి కనుక స్వీప్ చేస్తే ఏపీలో అధికారం దక్కుతుందన్నది కూటమి ఆలోచనగా ఉంది. ఆ దిశగా కూటమి ప్రభుత్వం వైపు నుంచి బాగానే కసరత్తు సాగుతోంది. భోగాపురం ఎయిర్ పోర్టు మొత్తం ఉత్తరాంధ్ర అభివృద్ధి దశనే కాదు రాజకీయ దశ దిశను మారుస్తుందా అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# 'దేవుడిపై యుద్ధం' పేరుతో ఉరి.. ఇరాన్‌లో కన్నీటిపర్యంతమైన మరో ప్రాణం!



స్వేచ్ఛగా జీవించడం ఒక నేరమా? మనసులోని భావాన్ని గొంతు విప్పి చెప్పడం దేవుడిపై యుద్ధం చేయడమేనా? ఇరాన్ ఉక్కుపాదం కింద మరొక అమాయక ప్రాణం అనంత వాయువుల్లో కలసిపోయింది. కళ్లల్లో వెయ్యి ఆశలు, గుండెల్లో స్వేచ్ఛాయుత భవిష్యత్తుపై కలలతో జీవిస్తున్న 20 ఏళ్ల అర్విన్ ఖైర్ఖాను ఇరాన్ ప్రభుత్వం జైలు చీకట్లలో ఉరితీసింది. ఉరితాడు బిగుసుకుంటున్న వేళ.. ఆ యువకుడి కళ్లల్లో మెదిలిన భయం, ఆ తల్లి కడుపుకోత, కుటుంబ సభ్యుల ఆక్రందనలు అంతర్జాతీయ సమాజం గుండెలను పిండేస్తున్నాయి.

**నిరసన స్వారానికి మరణశిక్షే జవాబా?**

ఇరాన్‌లో ఇటీవల వెల్లువెత్తిన ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు కేవలం ఒక రాజకీయ పోరాటం మాత్రమే కాదు. అది అక్కడి ప్రజల ఆత్మగౌరవ పోరాటం. మహిళల హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ, కఠిన ఇస్లామిక్ చట్టాలకు వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చిన లక్షలాది మందిలో అర్విన్ ఖైర్ఖా కూడా ఒకడు. కానీ అక్కడి న్యాయవ్యవస్థ అతనిపై మోపిన నింద ఏంటో తెలుసా? 'మొహారెబెహ్' అంటే దేవుడిపై యుద్ధం ప్రకటించడం.. దేవుణ్ని దూషించడం... హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకలను నొక్కడానికి ఇరాన్ ప్రభుత్వం మతపరమైన ఆరోపణలను ఒక ఆయుధంగా మలచుకుంటోందనడానికి ఈ ఉరిశిక్షే ప్రత్యక్ష నిదర్శనం. గతంలోనూ ఇద్దరు యువకులను బహిరంగంగా ఉరితీసి భయాందోళనలు సృష్టించిన పాలకులు, ఇప్పుడు అర్విన్‌ను బలితీసుకుని తమ రాక్షసత్వాన్ని మరోసారి చాటుకున్నారు.

**కన్నీటి సరస్సుగా మారిన పతనం**

హక్కుల సంస్థల ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఈ నిరసనల అలజడిలో ఇప్పటివరకు 30,000 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. భద్రతా బలగాల తులనాత్మక కాల్పులు, కస్టడీ మరణాలు, అర్ధరాత్రి అరెస్టులు ఇరాన్ వీధులను రక్తాసిక్తం చేస్తున్నాయి. సమాజానికి ఏదో చేయాలనే తపన ఉన్న వయసులోనే అర్విన్ ఊపిరిని నిలిపివేశారు. అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నా ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఇది తమ "చట్టబద్ధమైన చర్య" అని సమర్థించుకోవడం శోచనీయం.

**విన్నారా ఈ ఆక్రోశం?**

మానవ హక్కుల సంస్థలు ఎంతగా విజ్ఞప్తులు చేసినా నిరసనకారులపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్న ఇరాన్ వైఖరి మారడం లేదు. అర్విన్ ఖైర్ఖా ఉరిశిక్ష వార్త బయటకు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలని, ప్రాథమిక హక్కులని బూడిద చేస్తూ 'దేవుడి పేరుతో' ఒక పసిప్రాణాన్ని తీసే హక్కు ఎవరిచ్చారంటూ మానవతావాదులు ప్రశ్నిస్తున్నారు.

అర్విన్ ఖైర్ఖా ఇక లేడు.. కానీ అతను చిందించిన ప్రతీ రక్తపు బొట్టు.. ఆయన విడిచిన చివరి శ్వాస ఇరాన్ ఉద్యమానికి మరో నిప్పుకణికగా మారక మానదు.

# మంచు ముఱిపెంలో.. మరణ ఆస్వాదన!!



మామూలు పర్వతాలు ఎక్కేవారు చాలా మంది ఉంటారు. కానీ, మంచు పర్వతాలను అది కూడా.. అతి తీవ్రమైన శీతల పవనాలు వీచే పర్వతాలను అధిరోహించేవారు చాలా వరకు తక్కువ మంది ఉంటారు. అయితే.. ఇలాంటివారిలో 43 ఏళ్ల నిర్మల్ పూర్జా ఒకరు. నేపాల్‌కు చెందిన ఈ యువ పర్వతారోహకుడికి సాధారణ పర్వతాలు కాదు.. మంచు పర్వతాలు అధిరోహించడం అంటే మహా పిచ్చి.. ఆ పిచ్చే ఆయన ప్రాణాలు తీసింది. అత్యంత కఠినమైన మంచు పర్వతంగా పేరొందిన పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని -బ్రాడ్ పీక్- పర్వతాన్ని అధిరోహిస్తున్న క్రమంలో హిమపాతం కారణంగా ఆయన మృతి చెందారు.

**జీవితంలో ఫస్ట్ రావాలని..**

ఒక్కొక్కరికి ఒక్కొక్క ఆశయం ఉంటుంది. నిర్మల్ పూర్జాకు కూడా ఒక ఆశయం ఉంది. అదే.. ఎవరూ అధిరించేందుకు, సాహసం చేసేందుకు కూడా ముందుకు రాని పర్వతాలనుఅధిరోహించి రికార్డు సృష్టించాలని!. ఇలానే ఇప్పటి వరకు ఆయన ఎన్నో సాహస యాత్రలు చేశారు. 2021 గడ్డకట్టే శీతాకాలంలో అత్యంత క్లిష్టమైన కే2 పర్వతాన్ని అధిరోహించి రికార్డు సృష్టించారు. ఈ సాహస యాత్రల్లో పూర్జా ఒక్కరే కాదు.. తనకో బృందాన్ని కూడా రెడీ చేసుకున్నారు. వారిని కూడా మంచు పర్వతాలు అధిరోహించేలా ప్రోత్సహిస్తారు. ఇలా.. ఆయన జీవితం పర్వతాలకు.. మంచుకే పరిమితం అయిపోయింది.

**ఒక్కసారే ఇంటికి..**

నేపాల్‌కు చెందిన పూర్జాకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్తే.. అక్కడ అభిమానులు అల్లుకు పోతారు. నిజానికి సినిమా హీరోలకు కూడా అంత మంది జనం ఉండరని పలువురు వ్యాఖ్యానించడం గమనార్హం. పూర్జా అవివా హితుడు. పర్వతాలే తన దోస్తులని చెప్పే నిర్మల్.. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఇంటికి వెళ్తారు. అది కూడా తన మాతృమూర్తి పుట్టిన రోజును పురస్కరించుకుని ఇంటికి వెళ్లి వచ్చేస్తారు. ఆయన ఎక్కువగా పర్వతాలు.. అధిరోహకులు, సంఘాలు వీటితోనే కాలక్షేపం చేస్తారు. ఇక, ఆదాయం అంటారా.. పర్వతారోహకులకు ఇచ్చే ప్రోత్సహకాలు.. నగదు బహుమతులు కోకొల్లలు. మరో మాట ఏంటంటే.. ఈయనకు నేపాల్ ప్రకటనల్లో మంచి పేరుంది. దీంతో ప్రకటనల ద్వారా కూడా ఆదాయం సంపాయిస్తున్నారు.

**నెట్‌ఫ్లిక్స్‌లో..**

ప్రఖ్యాత ఓటీటీ వేదిక నెట్ ఫ్లిక్స్.. పూర్జా జీవితంపై ప్రత్యేక డాక్యుమెంటరీని రూపొందించింది. కొన్ని సిరీస్‌ల రూపంలో విడుదల చేసిన దీనికి భారీ ఫాలోయింగ్ వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 8 వేల మీటర్ల ఎత్తైన 14 పర్వతాలను ఏడు నెలల్లోపే అధిరోహించి 2019లో చరిత్ర సృష్టించిన నేపథ్యాన్ని పురస్కరించుకుని '14 పీక్స్: నథింగ్ ఈజ్ ఇంపాజిబుల్'(14 పర్వతాలు: ఏదీ అసాధ్యం కాదు) టైటిల్‌తో వచ్చిన డాక్యుమెంటరీ అపూర్వ స్పందనను సొంతం చేసుకుంది. కాగా.. పూర్జా మృత దేహం తీసుకురావడం కష్టమని అధికారులు తెలిపారు. దాదాపు 7 వేల మీటర్ల ఎత్తయిన పర్వత ప్రాంతంలో కూరుకుపోయారని చెప్పుకొచ్చారు. ఈయన వెంట వెళ్లిన బృందంలోని సభ్యులు కూడా గల్లంతయ్యారు.

# హితుడు...స్నేహితుడు...ఏడీ ఎక్కడ ?



మహా భారతంలోకి వెళ్తే హితుడా అని పదే పదే తనలో మరో ప్రాణం అయిన కర్ణుడు గురించి సుయోధనుడు తలచుకుంటూ ఉంటాడు. ఆ ఇద్దరి స్నేహం ఆదర్శప్రాయం. సుయోధనుడి కోసం ఎంతదాకా నైనా అని అంటాడు కర్ణుడు. ఆఖరుకు తన వద్దకు వచ్చి శ్రీకృష్ణుడు పాండవ పక్షం వహిస్తే రాజ్య భోగాలు అన్నీ లభిస్తాయని చెప్పినా స్నేహితుడికే కట్టుబడి ఉంటానని చెబుతాడు. చివరికి స్నేహితుడి కోసం ప్రాణం విడిస్తాడు. అందుకే హితుడు అయినా స్నేహితుడు అయినా కర్ణుడే. అలాగే మరో కథ పురాణాలలో ప్రసిద్ధిగా ఉంటుంది. అది కుచేలుడు శ్రీక్రిష్ణుడులది. కుచేలుడి పేదరికం కృష్ణుడి రాచరికం ఈ పవిత్ర స్నేహానికి ఎక్కడా అడ్డు రాలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కథలు ఉన్నాయి.

**ఆపద కంటే ముందే :**

స్నేహితుడు అన్న వాడు ఆపద కంటే ముందే వచ్చి అండగా ఉంటాడు. తన దోస్త్ కి ఏమైనా జరిగితే అన్న దాని కంటే జరగకుండానే జాగ్రత్తపడతాడు. స్నేహితుల మధ్య తారతమ్యాలు ఉండవు, అరమరికలు అంతకంటే ఉండవు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే ఏ బంధంలోనూ చెప్పుకోలేని విషయాలు విప్పుకోలేని చిక్కు ముళ్ళు స్నేహితుల దగ్గర మాత్రమే పరిష్కారం అవుతాయి. అందుకే రక్త బంధం కంటే గొప్పది స్నేహం అని అంటారు. దీనికి ఏ బంధంగా చూడాలో సరైన నిర్వచనం కూడా ఇప్పటివరకూ ఎవరూ చెప్పలేకపోయారు అంటేనే స్నేహం ఎంతటి పవిత్ర బంధమో అర్థం అవుతోంది కదా.

**ఇంతకీ ఉన్నారా మరి :**

అయితే స్నేహితులు ఉన్నారు అంటారు, కానీ గొప్ప స్నేహితులు ఉన్నారా ఎవరికైనా ఈ రోజుల్లో అంటే జవాబు కోసం తడుము కోవాల్సిందే. ఎందుకంటే ఈ రోజులలో అన్నీ కృత్రిమ బంధాలే కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. స్నేహం కూడా కలుషితం అయిపోయింది. ఆర్థికంగా ఆదుకోకపోతే స్నేహితుడే కాదు, అలాగే ఇవాళ స్నేహితుడు రేపటికి ఉండడం లేదు, స్కూల్ డేస్ లో స్నేహాన్ని జీవిత కాలం వరకూ కంటిన్యూ చేసిన వారు ఎంత మందో వేళ్ళ మీద లెక్క బెట్టవచ్చు. అవసరాలకు స్నేహాలు అన్నట్లుగా తయారు అయ్యాయి. అన్ని బంధాలు ఆర్థిక బంధాలే అన్న దానికి వర్తమాన స్నేహం కూడా అతీతం కాదని కూడా ప్రస్తుతం నిరూపణ అవుతోంది.

**ఒంటరిగానే ఉంటూ :**

ఇక స్నేహితులు ఉన్న వారు అయితే అలాంటి పరిస్థితి. అదే సమయంలో స్నేహాలు, స్నేహితులు ఉన్నారా అంటే దానికి కూడా జవాబు లేదు. ఎందుకంటే మనిషి ప్రస్తుతం ఒంటరిగా అయిపోతున్నాడు. ఎక్కడ చూసినా తనలో తానే అయిపోతున్నాడు. చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే చాలు సర్వస్వం అదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరితోనూ మాట్లాడే తీరిక కానీ ఓపిక కానీ అసలు ఉండటం లేదు, గతంలో చూస్తే ప్రతీ వారికీ గంపెడు మంది స్నేహితులు ఉండేవారు. ఇపుడు ఒక్కరు కూడా పక్కన నిలవని నేపథ్యం ఉంది. దీనికంతటికీ కారణం మనిషి సమాజానికి బంధాలకు దూరంగా జరుగుతున్న ఒక విచిత్ర వాతావరణం నెలకొనడమే అని అంటున్నారు. మంచి పుస్తకం మంచి స్నేహితుడు ఉంటే చాలు నీ జీవితం బాగుంటుంది అని పెద్దలు చెబుతారు. కానీ ఇపుడు ఆ రెండూ లేవు. మరి మంచి జీవితం ఉందా అంటే ఇపుడు అనుభవిస్తున్న భౌతిక సుఖాలు మంచికే అనుకుంటోంది ఒక తరం.

**భావోద్వేగాలు లేకుండానే :**

వర్తమానంలో భావోద్వేగాలకు పెద్దగా స్థానం ఉండడం లేదు అన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. మనసు అన్నది ఎక్కడో లోపలి పొరలలో ఉందో లేదో కూడా తెలియని స్థితి అంటున్నారు. మనసుతో కలిసే స్నేహాలు ఎపుడూ శాశ్వతమే కానీ ఆ మనసుని సైతం మొద్దుబార్చే బిజీ జీవితం, ఒత్తిడి జీవితం అలాగే సోషల్ మీడియా యుగం నడుస్తున్న వేళ నిజమైన స్నేహం ఎండమావిగా మారుతోంది. మనసుకి నచ్చే స్నేహం కోసం నిజంగా ఎవరైనా అనుకున్నా వెతికి వేసారిపోవాల్సిందే అన్న వాతావరణం కనిపిస్తోంది. ఏది ఏమైనా ఒక్క మాట ఇక్కడ మననం చేసుకోవాలి. మనిషి అంటే మనసు ఉన్న వాడే. మనసు ఉంటే బంధాలు భావోద్వేగాలు కూడా ఉంటాయి. అవి లేని నాడు రోబోకు మనిషికీ పెద్దగా తేడా అయితే ఉండదు.

# ఫ్రెండ్ షిప్ డే: వీరంతా 'పొలిటికల్' ఫ్రెండ్స్!



స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా! అంటూ.. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం(ఆగస్టు 2) స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారు. రక్త సంబంధీకుల కన్నా.. స్నేహితుల మధ్య సఖ్యత ఎక్కువగా పెరుగుతోంది. ఏ చిన్న కష్టం వచ్చినా.. ఇంట్లో శుభకార్యాలు జరిగినా.. మనసు బాగోక పార్టీలు చేసుకున్నా.. ఫ్రెండ్సే ప్రత్యేక అతిథులు!. తొలి ఆహ్వానం.. అగ్రతాంబూలం కూడా వారికే!!. ఇది కేవలం సాధారణ జీవితాల్లోనే కాదు.. రాజకీయ నాయకుల మధ్య, పార్టీల మధ్య కూడా నేడు పెరుగు తున్న సంస్కృతి. మరక మంచిదే అన్నట్టుగా.. స్నేహం అన్ని విధాలా మనసుకు, వ్యక్తులకు కూడా హాయినిస్తుంది.ఇక, రాజకీయంగా చూసుకున్నా.. ప్రస్తుతం ఒకప్పటి స్నేహాల కంటే కూడా ఇప్పుడు రాజకీయ స్నేహాలు పెరుగుతున్నాయి. పార్టీలు, నాయకుల మధ్య అవసరం-అధికారం అనే రెండు పట్టాలపై పరుగులు పె డుతున్న స్నేహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తమిళనాట ఎన్నికల సమయంలో కాంగ్రెస్ డీఎంకేతో పొత్తు పెట్టుకుని 5 స్థానాల్లో విజయం దక్కించుకుంది. అనంతరం.. తన స్నేహాన్ని అధికారంలోకి వచ్చిన టీడీపీ అధిపతి, ప్రస్తుతం సీఎం విజయ్‌తొ కొనసాగిస్తోంది.

ఇక, బీజేపీ-టీడీపీ-జనసేనల మధ్య సఖ్యత నానాటికీ పెరుగుతోందన్న సంకేతాలు ఇస్తున్నాయి. తాజాగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం.. దీనికి కొసమెరుపు. ఈ వేదికగా మూడు పార్టీల అగ్రనేతలు.. కూడా తమ స్నేహం మరింత చిగురించిందన్న సంకేతాలు పంపించారు. ఇది.. ఏపీలో రాబోయే ఎన్నికల వరకు పార్టీలకు, నాయకులకు కూడా బూస్ట్‌గా పనిచేయనుంది. అంతర్గతంగా కూడా.. ఈ మూడు పార్టీలు.. తన-స్నేహాన్ని-పటిష్టం చేసుకునే దిశగానే అడుగులు వేస్తున్నాయి.

**ఈ స్నేహం డిఫరెంట్..**

ఇక, రాజకీయ స్నేహాల విషయంలో కొన్ని బయటకు స్పష్టంగా ఉంటే.. మరికొన్ని అంతర్గత స్నేహాలు కనిపిస్తాయి. వీటిని కూడా తప్పుబట్టడానికి అవసరం లేదు. ఎందుకంటే.. పొలిటికల్ స్నేహం అన్నా.. పరస్పర ప్రయోజనం.. పరస్పర అవసరం రెండూ ఉంటాయి. వైసీపీ-బీజేపీ, బీఆర్ ఎస్-బీజేపీల మధ్య అంతర్గత సఖ్యత ఉందన్నది రాజకీయ వర్గాల్లో ఎప్పటి నుంచో ఉన్న చర్చే!. సో.. ఎవరి అవసరం వారిది. ఇక, తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్‌కు ఎంఐఎంతో ఉన్న స్నేహం కూడా ఈ కోవలోకే వస్తుందని అంటున్నారు. పైకి కనిపించని ఈ -మిత్రత్వం- ఆ పార్టీల ఉమ్మడి లక్ష్యాలతోపాటు.. వ్యక్తిగత అవసరాల ను కూడా తీర్చుతున్నాయి. మొత్తంగా.. ప్రపంచ ఫ్రెండ్ షిప్ డే నాడు.. రాజకీయ ఫ్రెండ్స్ కూడా శుభాకాంక్షలు చెప్పుకోవడం గమనార్హం.

# ఛత్తీస్ గఢ్ వలస కూలీల్ని కశ్మీర్ లో మతం అడిగి చంపేశారా?

సున్నిత అంశాల్ని ప్రస్తావించే వేళలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరం. వాస్తవాన్ని వాస్తవంగా చెప్పాల్సిన బాధ్యత మీడియా మీద ఉన్నప్పటికి.. ఎవరికి వారు వారికి నచ్చినట్లుగా రిపోర్టు చేసే బాధ్యతారాహిత్యమైన తీరు మీడియా సంస్థల్లో కనిపిస్తోంది. అంతేకాదు.. వాస్తవాన్ని వాస్తవంగా చెప్పే కన్నా.. అందుకు భిన్నమైన ధోరణిని ప్రదర్శిస్తున్న తీరు ఏ మాత్రం మంచి సంప్రదాయం కాదన్నది మర్చిపోకూడదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా జమ్ముకశ్మీర్ చోటు చేసుకున్న ఒక విషాద ఉదంతాన్ని ప్రస్తావించాలి.

కుల్గాం జిల్లా కేలం ప్రాంతంలో ఇటుక బట్టీల్లో పని చేస్తున్న ఛత్తీస్ గఢ్ కు చెందిన ఇద్దరు వలస కార్మికులను శుక్రవారం రాత్రి కాల్చి చంపేశారు. వీరిని హత్య చేయటానికి ముందు ఉగ్రవాదులు వారిని మతం అడిగి మరీ చంపేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన ఇద్దరు ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన 24 ఏళ్ల దీపక్ రాత్రే, 28 ఏళ్ల భూపేంద్ర బైనాగా చెబుతున్నారు. కాల్పుల్లో దీపక్ ఘటనా స్థలంలో మరణిస్తే.. భూపేంద్ర మాత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. వీరిద్దరు ఛత్తీస్ గఢ్ లోని సారంగఢ్ - బిలాయ్ గఢ్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో దీపక్ ఎనిమిది నెలల క్రితం ఉపాధి కోసం వెళితే.. భూపేంద్ర మాత్రం మూడు నెలల క్రితమే జమ్ముకశ్మీర్ కు వెళ్లినట్లుగా గుర్తించారు.

ఈ దారుణ విషాద ఉదంతాన్ని సంచలనం కోసమో.. మరే ఇతర అజెండాతో కాకుండా.. వాస్తవాలకు దగ్గరగా.. ఉన్నది ఉన్నట్లుగా చెప్పాల్సిన అవసరం ఉంది. అంతేకాదు.. అసలేం జరిగింది? ఆ తర్వాత జరిగిన పరిణామాలు కూడా అంతే కీలకం. గడిచిన కొన్నేళ్లుగా భారతదేశంలో ఒకలాంటి తప్పుడు విధానం ఎక్కువగా అమలవుతోంది. ఇందుకు మీడియా సంస్థలు తమదైన పాత్రను పోషించటం ఒక విషాదంగా చెప్పాలి.తాజా ఉదంతాన్నే తీసుకుంటే ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. అదేమంటే.. వలస కూలీలు హత్యకు గురి కావటం కఠిన వాస్తవమైతే.. ఆ ఘోరం ఎలా జరిగింది? అందుకు బాధ్యులు ఎవరు? ఈ హత్యల వెనుక అజెండా ఏంటి? ఏ ఉద్దేశంతో ఈ దారుణం చోటు చేసుకుంది? అన్నది అత్యంత కీలక ప్రశ్నలు. ఈ లోతుల్లోకి వెళితే.. తొలుత స్థానిక కశ్మీరీ మీడియా సంస్థలు ఈ ఉదంతాన్ని ఎలా రిపోర్టు చేశాయి? అన్న విషయంలోకి వెళితే.. పాకిస్థాన్ మద్దతుతో పని చేస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లుగా పేరకొన్నారు. పోలీసు రికార్డుల్లో లేని.. సాధారణ పౌరుల మాదిరి తిరిగే హైబ్రిడ్ ఉగ్రవాదులు ఈ పిరికిపంద చర్యకు పాల్పడి ఉంటారని పేర్కొన్నారు.అమర్ నాత్ యాత్ర విజయవంతంగా సాగుతున్న వేళ.. కశ్మీరీ వ్యాలీలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయన్న నమ్మకాన్ని చెరిపివేసేందుకు ఉగ్రవాదులు ఈ లక్షిత దాడికి పాల్పడినట్లుగా కశ్మీరీ మీడియా విశ్లేషించింది. అదే సమయంలో బాధితుల కుటుంబాలు ఆరోపించిన 'మతం.. కులం అడిగి చంపారు' అనే అంశంపై మాత్రం కశ్మీరీ మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రస్తావించలేదు. అధికార యంత్రాంగం ఏదీ కూడా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన జారీ చేయకపోవటాన్ని చెబుతున్నారు.

స్థానికేతర వలస కార్మికులపై జరిగిన దాడిగానే కశ్మీరీ మీడియా రిపోర్టు చేసింది. జాతీయ మీడియాతో పాటు.. పలు ప్రాంతీయ మీడియాలో మాత్రం భిన్న కోణాల్లో రిపోర్టు కావటం గమనార్హం. అయితే.. ఈ ఉదంతంపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి, లెఫ్టినెంట్ గవర్నర్.. విపక్ష నేత మొదలుకొని పలువురు నాయకులు ఈ ఉదంతాన్ని తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో పలువురు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అయితే.. మతం పేరు అడిగి చంపారు? అన్న అంశాన్ని మాత్రం ఎవరూ హైలెట్ చేయలేదు. వలస కూలీలను చంపేయటాన్ని మాత్రం తీవ్రంగా తప్పు పట్టిన ధోరణి కనిపిస్తుంది.అదే సమయంలో బాధితుల స్వరాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లో అక్కడి మీడియా ఎలా స్పందించింది? అన్న అంశంలోకి వెళితే.. ఉగ్రవాదులు ఇద్దరు వలస కార్మికులను చంపేసే ముందు వారి పేర్లు.. వారి కులం.. మతం వివరాల్ని అడిగి తెలుసుకున్న తర్వాతే చంపేసినట్లుగా బాధితుల్లో ఒకరైన దీపక్ తల్లి కన్నీరుమున్నీరు అవుతూ చెప్పిన మాటల్ని ఛత్తీస్ గఢ్ మీడియా ప్రచురించింది. అక్కడ ఉన్న ఇతర కార్మికుల్లో హిందువులైన వీరిద్దరినే ఏరికోరి చంపారనే ఆరోపణల్ని ఛత్తీస్ గఢ్ మీడియా సంస్థలు హైలెట్ చేయటం కనిపిస్తుంది.

అంతేకాదు.. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన దీపక్.. భూపేంద్ర కుటుంబాలు ఎంతటి తీవ్రమైన పేదరికంతో ఉన్నారన్న అంశంతో పాటు.. పని కోసం వలస వెళితే.. ప్రాణాలు తీసిన వైనాన్ని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైన అంశాలకు పెద్దపీట వేయటం కనిపిస్తుంది.అంతేకాదు.. ఉపాధి కోసం వెళ్లిన ఇద్దరు యువకులు ప్రాణాలు పోగొట్టుకొని వచ్చిన అంశంపై స్థానికంగా వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని మీడియా ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వటం కనిపిస్తుంది.

# జెన్-Z కు ఎర్లీగా బట్టతల.. స్టార్టప్‌లకు బిలియన్ డాలర్ అవకాశం.. పోటీపడుతున్న కంపెనీలు

ఒకప్పుడు 35 నుంచి 40 ఏళ్లలో వచ్చే బట్టతల సమస్య ఇప్పుడు ఎర్లీ ట్వంటీస్ లోనే.. అంటే 20 ఏళ్ల నుంచే వస్తోంది. కనీసం పెళ్లి కాకుండా.. సగం వయసు మల్లకుండా బట్టతల రావడమేంటని.. యంగ్ ఏజ్ లో మిడిల్ ఏజ్ ఛాయలు కనిపించడంపై జెన్ జెడ్ లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధమవుతున్నారు. దీన్నే కంపెనీలు క్యాష్ చేసుకుంటున్నాయి. అతి పెద్ద బిజినెస్ అవకాశంగా భావిస్తూ స్టార్టప్స్ పుట్టుకొస్తున్నాయి.

ఇరవై రెండేళ్ల రోహన్‌కు మొదటిసారి ఫోటోలో కనిపించింది. స్నేహితుడు పెళ్లి ఫోటోలో ట్యాగ్ చేయగా, ఫ్లాష్‌లో అతని జుట్టు రేఖ వెనక్కి పోయినట్లు స్పష్టంగా కనిపించింది. అద్దంలో గమనించని విషయం ఫోటోలో బయటపడింది. ఇలాంటి సమస్య ఇండియాలోని చాలా సిటీల్లో చాలా మంది యువకుల్లో కనిపిస్తోంది. దీంతో ఇరవైల ప్రారంభంలోనే డెర్మటాలజిస్టులను సంప్రదిస్తున్నారు. గతంలో నలభైల్లో వచ్చే సమస్య ఇప్పుడు ఇరవైల్లోనే కనిపించడం ఆందోళన కలిగించే అంశం.



### చిన్న వయసులోనే..

వీఎల్‌సీసీ డెర్మటాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక కేశవ్ చెప్పిన ప్రకారం, 20 ఏళ్ల కింద జుట్టు రాలే సమస్యతో వచ్చేవారు సాధారణంగా 35 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు వారు. ఇప్పుడు చాలా మంది టీనేజర్లు, ఇరవైల ప్రారంభంలోనే ఈ సమస్యతో డెర్మటాలజిస్టుల దగ్గరకు పరుగు పెడుతున్నారు. సెల్ఫీలు, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వల్ల యూత్ తమ జుట్టులో వచ్చిన మార్పును గమనించడం తేలిక అయిపోయింది. అయితే ఇది కేవలం మానసిక విషయం కాదు. ఇది చాలా మందిని వేధిస్తున్న సమస్య. మోడ్రన్ సిటీ లైఫ్ జుట్టు కణాలపై ప్రభావం చూపుతోంది. ప్రాసెస్డ్ ఆహారం, నిద్ర లేకపోవడం, ఉద్యోగ ఒత్తిడి, కాలుష్యం వంటివి శరీరంలో ఇన్ ఫ్లేమేషన్ పెంచుతున్నాయి. ఇది జుట్టు ముందుగానే రాలటానికి కారణం అవుతోందని ఆయన చెప్పారు.

### బాధపడేవారు ఎక్కువ.. చికిత్స తీసుకునేవారు తక్కువ

ఇండస్ట్రీ రీసెర్చ్ ఫర్మ్ రెడ్‌సీర్ అంచనా ప్రకారం, పట్టణాల్లో 8.2 కోట్ల మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మంది ఇంటి దగ్గరనే చికిత్స చేసుకుంటున్నారు. 5.9 కోట్ల మంది హోమ్ రెమెడీలు వాడుతున్నారు. 1.6 కోట్ల మంది షాంపూ లేదా సీరం కొనుక్కుంటున్నారు. కేవలం 50 లక్షల మంది మాత్రమే మెడికేటెడ్ ప్రొడక్ట్స్ వాడుతున్నారు. క్లినిక్‌కు వచ్చేవారు కేవలం 10 లక్షల మంది మాత్రమే. ఇండియాలో ఇది పెద్ద మార్కెట్‌గా మారుతోంది. జుట్టు రాలే చికిత్స విభాగం 2024లో సుమారు 282 మిలియన్ డాలర్ల మార్కెట్ అయితే.. ఇది 539 మిలియన్ డాలర్లు దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. హెయిర్ కేర్ మార్కెట్ 2026లో సుమారు 4.1 బిలియన్ డాలర్లు ఉంటే, 2031 నాటికి 5.2 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.

### పెట్టుబడులు సమీకరిస్తున్న స్టార్టప్‌లు

ఇండియాలో ఉన్న సమస్యను బాగా క్యాష్ చేసుకుంటున్న బ్రాండ్‌లలో ట్రయా ఒకటి. 2019లో ముంబైలో స్థాపించిన ఈ కంపెనీ జుట్టు రాలడాన్ని కేవలం కాస్మెటిక్ సమస్యగా కాకుండా ఆరోగ్య హెల్త్ సమస్యగా చెబుతూ కస్టమర్లను ఆకట్టుకుంటోంది. కస్టమర్లు ఆన్‌లైన్ టెస్ట్ చేసుకుని, అలోపతి, ఆయుర్వేదం, పోషకాహారం కలిపిన పర్సనల్ ట్రీట్ మెంట్ అందిస్తున్నారు.

ట్రయా ఇప్పటివరకు సుమారు 18.7 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించింది. దీని విలువ 135 మిలియన్ డాలర్లు పైన ఉందని తెలుస్తోంది. రూ. 2,000 కోట్ల రెవెన్యూ లక్ష్యంతో పనిచేస్తోంది. టైర్-2, టైర్-3 సిటీల నుంచి 70 శాతం కస్టమర్లు వస్తున్నారని కో-ఫౌండర్ సలోని ఆనంద్ చెప్పారు.

అయితే సమస్యను ముందుగానే గుర్తించి, సరైన నిర్ధారణ చేసుకోవాలి. ఇంటర్నెట్‌లో దొరికే చిట్కాలతో నెలలు నెలలు సమయం వృథా చేయకుండా.. డాక్టర్ల సలహా మేరకు ట్రీట్ మెంట్ తీసుకోవడమే మంచిదని చెబుతున్నారు.

# 2026లో కొత్త ఇల్లు కడుతున్నారా? ఈ 5 ఫీచర్లు అస్సలు మిస్ కావద్దు!

గది మూడ్‌ను పూర్తిగా మార్చే సరికొత్త లైటింగ్ వ్యవస్థ

ఇంటీరియర్ డిజైన్‌లో కలిసిపోయే ఆధునిక స్విచ్‌బోర్డులు

నిర్మాణ దశలోనే పక్కా ఎలక్ట్రికల్ ప్లానింగ్ అవసరం

అవసరమైనంత వరకే స్మార్ట్ ఫీచర్ల వినియోగం

భారతీయ వాతావరణాన్ని తట్టుకునే నాణ్యమైన ఉత్పత్తుల ఎంపిక



ఒకప్పుడు ఖరీదైన ఫర్నిచర్, ఆడంబరమైన డిజైన్లు ఉంటే అదే పర్ఫెక్ట్ ఇల్లు అనుకునేవారు. కానీ, 2026 నాటికి ఆ అభిప్రాయం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ప్రజలు కేవలం బాహ్య సౌందర్యానికే కాకుండా, సౌకర్యవంతమైన జీవనశైలికి, ఇంటిలోని ప్రతి వస్తువు పనిచేసే విధానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రోజూవారీ జీవితం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగిపోవాలంటే ఇంటి నిర్మాణం, డిజైన్‌లో కొన్ని కీలక మార్పులు తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు.

ప్రముఖ ఎలక్ట్రికల్ సంస్థ 'వైనా ఎలక్ట్రిక్' మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ షా, టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో 2026లో ఇంటి నిర్మాణంలో తప్పనిసరిగా ఉండాల్సిన ఐదు ముఖ్యమైన అంశాలను వివరించారు. ఆయన ప్రకారం, విలాసం కంటే ఆలోచనాత్మకమైన డిజైన్ కే ఎక్కువ విలువుంటుంది.

### 1. గది మూడ్‌ను మార్చే లైటింగ్

గదుల్లో ప్రకాశవంతంగా వెలిగే తెల్లటి లైట్లకు కాలం చెల్లింది. ఇప్పుడు ఇంటి యజమానులు సాయంత్రం వేళల్లో, పడకగదుల్లో, కళాఖండాలను ప్రదర్శించే చోట కంటికి హాయినిచ్చే వెచ్చని కాంతిని కోరుకుంటున్నారు. గది వాతావరణాన్ని మార్చేందుకు, అందంగా తీర్చిదిద్దేందుకు కాంపాక్ట్ సీఓబీ డౌన్‌లైటర్లు బాగా ప్రాచుర్యం పొందాయి. కేవలం ప్రకాశంపైనే కాకుండా, లైటింగ్ ఆప్టిక్స్, స్థిరమైన పనితీరు, ఎక్కువ కాలం మన్నే సామర్థ్యంపై దృష్టి సారిస్తున్నారు. లైటింగ్‌ను కేవలం ఒక ఫంక్షనల్ వస్తువుగా కాకుండా ఇంటీరియర్ స్టైలింగ్‌లో ఒక భాగంగా చూస్తున్నారు.

### 2. ఇంటీరియర్‌కు తగ్గ స్విచ్‌బోర్డులు

ఇంటి లోపలి డిజైన్లు తేలికగా, మినిమలిస్టిక్‌గా మారుతున్న కొద్దీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు కూడా వాటిలో కలిసిపోయేలా ఉండాలని ఆశిస్తున్నారు. గోడలకు అందంగా రంగులు వేసి, ఆధునిక ఫర్నిచర్ అమర్చిన తర్వాత పాతకాలం నాటి స్విచ్‌బోర్డులు పెడితే ఆ అందం దెబ్బతింటుంది. అందుకే ఇప్పుడు స్లిమ్ ప్రొఫైల్స్, సున్నితమైన ఫినిషింగ్, మృదువైన ఆపరేషన్ ఉన్న స్విచ్‌లకు డిమాండ్ పెరిగింది. కేవలం బయటి లుక్‌కే కాదు, లోపలి నాణ్యతకు కూడా ప్రాధాన్యమిస్తున్నారు. వేడిని తట్టుకునేలా, ఎక్కువ కాలం మన్నేలా, విద్యుత్ ఉపకరణాలను రక్షించేలా ఉండే నాణ్యమైన అంతర్గత భాగాలను కోరుకుంటున్నారు. సౌందర్యం, భద్రత రెండూ ఒకే ప్రమాణంగా మారాయి.

### 3. పక్కా ఎలక్ట్రికల్ ప్లానింగ్

ఇల్లు పూర్తయ్యాక అవసరం కోసం గోడలను పగలగొట్టి కొత్త సాకెట్లు, వైర్లు ఏర్పాటు చేసుకోవడం చాలా ఇళ్లలో చూస్తుంటాం. ఈ ధోరణి మారుతోంది. ఇంటి నిర్మాణానికి ముందే పక్కా ఎలక్ట్రికల్ ప్లానింగ్ ఉండాలని నేటి తరం భావిస్తోంది. పడకగదుల్లో బెడ్స్ దగ్గర ఛార్జింగ్ పాయింట్లు, వంటగదిలో అదనపు సాకెట్లు, ఏసీల కోసం ప్రత్యేక లైన్లు, వోల్టేజ్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణకు సర్జ్ ప్రొటెక్షన్, నీట్‌గా అమర్చిన డిస్ట్రిబ్యూషన్ బోర్డులు వంటివి ముందుగానే ప్లాన్ చేసుకుంటున్నారు. ఇది ఇంటిని మరింత ఆర్గనైజ్డ్‌గా, సురక్షితంగా మార్చడమే కాకుండా భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉంచుతుంది.

### 4. సహజంగా అనిపించే స్మార్ట్ ఫీచర్లు

ఇల్లంతా సంక్లిష్టమైన ఆటోమేషన్ సిస్టమ్‌లతో నింపడం కంటే, రోజువారీ జీవితంలో సులభంగా ఇమిడిపోయే చిన్న చిన్న స్మార్ట్ ఫీచర్లకే ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు. సాయంత్రం వేళల్లో లైటింగ్ తగ్గించుకోవడానికి డిమ్మర్లు, కారిడార్లలో మోషన్ సెన్సార్ లైట్లు, లివింగ్ ఏరియాల్లో టచ్ స్విచ్‌లు, ఒకటి రెండు వాయిస్ కంట్రోల్డ్ సర్క్యూట్లు వంటివి ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "స్మార్ట్‌నెస్ అనేది మనకు సాయం చేసేలా ఉండాలి కానీ, మనమే దాన్ని మేనేజ్ చేసే ఒక వ్యవస్థలా మారకూడదు" అనే భావన బలపడుతోంది.

### 5. వాస్తవ పరిస్థితులను తట్టుకునే ఉత్పత్తులు

భారతదేశంలోని వాతావరణ పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. అధిక వేడి, దుమ్ము, ధూళి, కరెంటులో హెచ్చుతగ్గులు, నిరంతర వాడకం వంటి సవాళ్లను తట్టుకునే ఉత్పత్తులకే డిమాండ్ పెరుగుతోంది. లైట్లలో వేడిని బయటకు పంపే మెరుగైన హీట్ డిస్సిపేషన్, స్విచ్‌లలో దృఢమైన అంతర్గత భాగాలు, ఫాల్ట్స్ వచ్చినప్పుడు వేగంగా స్పందించే భద్రతా పరికరాలు వంటివి కీలకంగా మారాయి. కేవలం ఆదర్శవంతమైన పరిస్థితుల్లోనే కాకుండా, వాస్తవ వినియోగంలోనూ ఉత్పత్తులు సమర్థవంతంగా పనిచేయాలని వినియోగదారులు ఆశిస్తున్నారు.

చివరగా, 2026 నాటి ఆధునిక ఇల్లు అంటే కేవలం విలాసం కాదు. అది ఆలోచనాత్మకమైన ఎంపికల సమాహారం. ఎలక్ట్రికల్, డిజైన్ ఎంపికలు ఉద్దేశపూర్వకంగా ఉన్నప్పుడు, ఆ ఇల్లు సౌకర్యవంతంగా, ఆహ్లాదకరంగా ఉంటూ జీవితాన్ని సులభతరం చేస్తుంది.

# హైదరాబాద్‌లో రియల్ బూమ్.. కానీ అందుబాటు ధరలే అసలు సవాల్!



హైదరాబాద్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ మార్కెట్ దేశంలోనే అత్యంత పటిష్ఠమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) సృష్టిస్తున్న ఉద్యోగాలు, విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల కన్నా సొంత అవసరాల కోసం ఇళ్లు కొనే (ఎండ్-యూజర్స్) వారి సంఖ్య పెరగడం వంటివి ఈ వృద్ధికి ఊతమిస్తున్నాయి. అయితే, మరోవైపు అమాంతం పెరిగిన ధరలు మధ్యతరగతి వర్గానికి గృహాలను దూరం చేస్తూ, అందుబాటు ధరల విషయంలో తీవ్రమైన సవాలు విసురుతున్నాయి. విక్రయాలపై ఇటీవల వెలువడిన గణాంకాలు కూడా మిశ్రమ ఫలితాలను చూపుతున్నాయి.

2025 మూడో త్రైమాసికంలో నగరంలో ఇళ్ల ధరలు ఏడాది ప్రాతిపదికన సుమారు 13 శాతం పెరిగాయి. ప్రస్తుతం సగటున చదరపు అడుగు ధర రూ.6,700 నుంచి రూ.8,200 మధ్య ఉండగా, ప్రీమియం ప్రాంతాల్లో ఇది ఇంకా అధికంగా ఉంది. 2026 ప్రథమార్ధానికి సంబంధించి ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థలు భిన్నమైన గణాంకాలను వెల్లడించాయి. నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, ఈ కాలంలో 19,249 యూనిట్ల అమ్మకాలు జరిగి, 1 శాతం వృద్ధి నమోదైంది. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం (లాంచెస్) 2 శాతం తగ్గి 20,466 యూనిట్లుగా ఉంది. సగటు ధర 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.8,258కి చేరింది. అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఇళ్ల సంఖ్య (అన్‌సోల్డ్ ఇన్వెంటరీ) 3 శాతం పెరిగి 56,095 యూనిట్లకు చేరింది. మరోవైపు, జేఎల్ఎల్ (జేఎల్ఎల్) సంస్థ జులై 28న విడుదల చేసిన నివేదిక దీనికి భిన్నమైన చిత్రాన్ని చూపింది. వారి ప్రకారం, ఇదే కాలంలో హైదరాబాద్‌లో అమ్మకాలు 3 శాతం తగ్గి 16,067 యూనిట్లకు పరిమితమయ్యాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం ఏకంగా 14 శాతం పడిపోయి 17,281 యూనిట్లుగా నమోదైంది. జాతీయ స్థాయిలో మార్కెట్ 3 శాతం వృద్ధి సాధిస్తే, హైదరాబాద్‌లో మాత్రం అమ్మకాలు తగ్గడం గమనార్హం. రెండు సంస్థల నివేదికల్లోని గణాంకాల్లో తేడాలు ఉన్నప్పటికీ, మార్కెట్‌లో ధరలు అధికంగా ఉన్నాయన్నది స్పష్టమవుతోంది.

మారిన కొనుగోలుదారుల స్వరూపం

ప్రస్తుత మార్కెట్‌లో కొనుగోలుదారుల తీరు స్పష్టంగా మారింది. తెలంగాణ నరెడ్కో (చీూ=జుణజూ) ప్రకారం, 2026 మొదటి త్రైమాసికంలో అమ్ముడైన ఇళ్లలో దాదాపు 68 శాతం సొంత నివాసం కోసం కొనుగోలు చేసినవే. గత దశాబ్ద కాలంలో ఇదే అత్యధికం. దీంతో స్పెక్యులేటివ్ పెట్టుబడిదారుల ప్రభావం తగ్గింది. కేవలం ఐటీ రంగమే కాకుండా జీసీసీలు, ఇంజినీరింగ్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, తయారీ రంగాల్లో వస్తున్న ఉద్యోగాలు డిమాండ్‌ను నిలబెడుతున్నాయి.

### ప్రీమియం ఇళ్లకే ఆదరణ

ధరల పెరుగుదల ప్రభావంతో మార్కెట్ సెగ్మెంట్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. కోటి రూపాయలకు పైబడిన ఇళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రూ.1-2 కోట్ల మధ్య ధర కలిగిన ఇళ్లు 45 శాతం వాటాతో అతిపెద్ద కేటగిరీగా నిలిచాయి. అదే సమయంలో రూ. 50 లక్షల లోపు అందుబాటు ధరల ఇళ్ల వాటా 15 శాతానికి, కొన్ని నివేదికల ప్రకారం కేవలం 3 శాతానికి పడిపోయింది. దీంతో మధ్యతరగతి వర్గం నగరం శివార్లలోని కొల్లూరు, పటాన్‌చెరు వంటి ఔటర్ రింగ్ రోడ్డు సమీప ప్రాంతాలకు తరలిపోతోంది.

### భవిష్యత్తు అంచనాలు

అందుబాటు ధరలు తగ్గిపోవడం మార్కెట్‌కు ప్రధాన సవాలుగా మారింది. ఐదేళ్ల క్రితం నెలవారీ ఆదాయంలో 26-28%గా ఉన్న ఈఎంఐ భారం, ఇప్పుడు 41 శాతానికి చేరింది. దీంతో దేశంలోనే అత్యంత ఖరీదైన నగరాల్లో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. నిర్మాణ వ్యయం (చ.అ.కు రూ.2,100 - రూ.2,800), భూముల ధరలు పెరగడంతో డెవలపర్లు కూడా ధరలు తగ్గించేందుకు ఇష్టపడటం లేదు.

అయితే, రాబోయే దశాబ్ద కాలంలో హైదరాబాద్ మార్కెట్ బలంగానే ఉంటుందని, జీసీసీల విస్తరణ దీనికి అండగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ, గత ఐదేళ్లలో మాదిరిగా కాకుండా ధరల పెరుగుదల స్థిరంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అందుబాటు ధరలు మరింత క్షీణించడం, కొన్ని శివారు ప్రాంతాల్లో ఓవర్‌సప్లై, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జాప్యం వంటివి మార్కెట్‌కు ముప్పుగా పరిణమించే అవకాశాలున్నాయి.

# అనిల్ అంబానీకి ఎంతటి పరిస్థితి వచ్చింది?

ఒకప్పుడు దేశంలోనే అగ్రగామి పారిశ్రామికవేత్తగా వెలుగువెలిగి ఆ తర్వాత వరుస రుణ సంక్షోభాలతో వ్యాపార సామ్రాజ్యాన్ని కోల్పోయిన అనిల్ అంబానీకి ఈ పరిణామం కోలుకోలేని దెబ్బగా మారింది. గతంలోనే అనేక బ్యాంకింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలను ఎదుర్కొంటున్న ఆయనపై, ఇప్పుడు నేరుగా కోట్ల మంది ఉద్యోగుల పీఎఫ్ సొమ్ముకు సంబంధించిన కేసు నమోదు కావడం ఆయన వ్యాపార ప్రతిష్టను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసింది. అయితే ఈ ఆరోపణలను ఆయన ప్రతినిధులు తీవ్రంగా ఖండించినప్పటికీ ప్రభుత్వ విచారణ సంస్థలు ముమ్మర దర్యాప్తుకు సిద్ధమవ్వడంతో అనిల్ అంబానీ భవిష్యత్తు ఇప్పుడు అత్యంత కీలక మలుపు తిరిగింది.

ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీతో పాటు ఆయనకు చెందిన రిలయన్స్ క్యాపిటల్ సంస్థ.. పలువురు ప్రభుత్వ అధికారులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కేసు నమోదు చేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) నిధులను రిలయన్స్ క్యాపిటల్ బాండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా ?1,816 కోట్ల మేర భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందనే ప్రధాన ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.




### అసలు వ్యవహారం ఏమిటి?

సమాచారం ప్రకారం.. ఉద్యోగుల భవిష్యనిధికి సంబంధించిన సొమ్మును సురక్షితమైన మార్గాల్లో డిపాజిట్ చేసి వచ్చే రాబడి ద్వారా చందాదారులకు లాభాలు అందించాలనే ఉద్దేశంతో ఈపీఎఫ్ఓ గతంలో రిలయన్స్ క్యాపిటల్ జారీ చేసిన బాండ్లలో దాదాపు ?2,500 కోట్ల భారీ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టింది. అయితే తదనంతర పరిణామాల్లో రిలయన్స్ క్యాపిటల్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. దీంతో బాండ్ల కాలపరిమితి ముగిసినప్పటికీ ఆ సంస్థ చెల్లించాల్సిన అసలు, వడ్డీ బకాయిలను ఈపీఎఫ్ఓ కు తిరిగి చెల్లించలేకపోయింది. లెక్కల ప్రకారం అసలు, వడ్డీ కలిపి మొత్తం ?1,816 కోట్ల మేర ఈపీఎఫ్ఓ తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర కార్మిక శాఖ, సమగ్ర పరిశీలన అనంతరం లీగల్ చర్యలకు దిగి సీబీఐకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఈ కేసు నమోదుతో దర్యాప్తు వేగవంతం చేసిన సీబీఐ ప్రధానంగా ఈపీఎఫ్ఓ అధికారులు రిలయన్స్ క్యాపిటల్‌లో పెట్టుబడులు పెట్టే సమయంలో సరైన నిబంధనలు పాటించారా లేదా? నిధుల కేటాయింపులో ఏవైనా అక్రమాలు జరిగాయా? నిబంధనలను పక్కనపెట్టి ప్రభుత్వ అధికారులు ఎవరికైనా ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరించారా? నిధుల వినియోగంలో వైఫల్యం, పెట్టుబడి ఆమోదం తెలిపిన కమిటీ పాత్రపై లోతైన విచారణ జరగనుంది.

### రిలయన్స్ గ్రూప్ ఖండన

సీబీఐ కేసు నమోదు చేయడంపై రిలయన్స్ గ్రూప్ స్పందించింది. తమపై వచ్చిన ఆరోపణలను సంస్థ ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో అనిల్ అంబానీకి ఎటువంటి ప్రత్యక్ష ప్రమేయం లేదని వెల్లడించారు. 2022 మార్చిలోనే ఆయన రిలయన్స్ క్యాపిటల్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారని.. ఆ తర్వాత జరిగిన పరిణామాలకు లేదా సంస్థ ఆర్థిక లోటుపాట్లకు ఆయనను బాధ్యుడిని చేయడం సమంజసం కాదని వివరణ ఇచ్చారు.

ఈ కేసు ప్రస్తుతం ప్రారంభ దశలోనే ఉంది. సీబీఐ సేకరించే ఆధారాలు, తనిఖీల్లో బయటపడే విషయాల ప్రాతిపదికన తదుపరి చట్టపరమైన చర్యలు ఆధారపడి ఉంటాయి. కోట్లాది మంది ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్ నిధులను ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడి పెట్టేటప్పుడు ప్రభుత్వ సంస్థలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఈ కేసు ఒక మైలురాయిగా మారే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. దర్యాప్తు పూర్తికాక ముందే ఎవరినీ దోషులుగా నిర్ధారించలేమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

# జంక్ ఫుడ్ చూడగానే నోరూరుతోందా?



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో రుచికరమైన జంక్ ఫుడ్ వైపు మనసు మళ్లడం చాలా సహజం. పిజ్జాలు, బర్గర్లు, సమోసాలు వంటివి చూసినప్పుడు మన మెదడులో కలిగే 'క్రేవింగ్స్' మనల్ని నియంత్రించుకోనివ్వవు. అయితే ఇవి కేవలం తాత్కాలిక రుచిని మాత్రమే ఇచ్చి.. దీర్ఘకాలంలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకు కారణమవుతాయి. జంక్ ఫుడ్ తినాలనే బలమైన కోరికను మొగ్గలోనే తుంచివేసి, ఆరోగ్యకరమైన లైఫ్ స్టైల్ అలవర్చుకోవడానికిగల 7 ప్రభావవంతమైన చిట్కాలేంటో తెలుసుకుందాం. ఆఫీసు నుండి వస్తుంటే రోడ్డు పక్కన వేడివేడి సమోసాల వాసన మిమ్మల్ని లాగుతోందా? లేదా ఇంట్లో కూర్చున్నప్పుడు సడన్ గా పిజ్జా ఆర్డర్ చేయాలనిపిస్తోందా? నిజానికి ఇది మీకు ఆకలి వేయడం వల్ల వచ్చే కోరిక కాదు. మీ మెదడులో జరిగే కొన్ని రసాయన మార్పుల వల్ల కలిగే మాయాజాలం. ఈ క్రేవింగ్స్ లో చిక్కుకుంటే ఆరోగ్యం పాడవ్వడమే కాకుండా జేబు కూడా ఖాళీ అవుతుంది. మరి మనల్ని మనం నియంత్రించుకుంటూ, ఆ జంక్ ఫుడ్ ఆలోచనల నుండి ఎలా బయటపడాలి? మీ లైఫ్ స్టైల్ ను మార్చేసే ఆ 7 అద్భుతమైన చిట్కాలు. చాలా సార్లు మన శరీరం దాహాన్ని ఆకలిగా తప్పుగా అర్థం చేసుకుంటుంది. ఏదైనా జంక్ ఫుడ్ తినాలని అనిపించినప్పుడు వెంటనే ఒక గ్లాసు నీరు తాగండి. ఒక 15 నిమిషాలు ఆగి చూడండి. అప్పుడు ఆ కోరిక ఆటోమేటిక్ గా తగ్గిపోవడాన్ని మీరు గమనిస్తారు. ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటే అది మీకు ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. గుడ్లు, పప్పు ధాన్యాలు, పనీర్ లేదా నట్స్ తీసుకోవడం వల్ల మధ్యలో చిరుతిళ్లు తినాలనే కోరిక కలగదు. నిద్రలేమి వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. నిద్ర సరిగ్గా లేనప్పుడు శరీరం శక్తి కోసం చక్కెర, పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ వైపు మొగ్గు చూపుతుంది. రోజుకు 7-8 గంటల గాఢ నిద్ర క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుతుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు శరీరం 'కార్టిసాల్' అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది మనల్ని తీపి, నూనె పదార్థాలు తినేలా ప్రేరేపిస్తుంది. యోగా, ధ్యానం లేదా నచ్చిన పనిని చేయడం ద్వారా ఈ ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

బరువు తగ్గాలని భోజనం మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయి విపరీతమైన ఆకలి పుడుతుంది. ఫలితంగా కళ్ల ముందు కనిపించిన జంక్ ఫుడ్‌ను ఆపలేనంతగా తినేస్తారు. కాబట్టి క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవడం ముఖ్యం. చిప్స్‌కు బదులుగా నట్స్ (జీడిపప్పు, బాదం) లేదా వేయించిన శనగలు తీసుకోండి. తీపి తినాలనిపిస్తే చాక్లెట్లకు బదులుగా పండ్లు లేదా ఖర్జూరాలను ఎంచుకోండి. ఇలా చేయడం వల్ల రుచితో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుంది. వంటగదిలో లేదా ఆఫీసు డెస్క్‌లో జంక్ ఫుడ్ నిల్వ ఉంచకండి. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లోనే ఏదైనా తిని వెళ్లడం వల్ల బయటి తిండిపై ఆశ కలగదు. షాపింగ్ చేసేటప్పుడు ముందే లిస్ట్ రాసుకుని వెళ్లడం వల్ల అనవసరమైన చిరుతిళ్లు కొనకుండా ఉండవచ్చు.

# రోగనిరోధకత పెంచడంలో  దీనికి సాటి లేదు



గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా విస్తారంగా జీడి తోటలు కనిపిస్తుంటాయి. అయితే మన కళ్లు ఎప్పుడూ ఆ చెట్టు చివరన వేలాడే జీడి గింజల (జీడిపప్పు) మీదే ఉంటాయి. కానీ ఆ గింజకు ఆధారమైన రంగురంగుల జీడి పండును మాత్రం మనం పెద్దగా పట్టించుకోము. తోటల్లో రాలిపోయి, నేలపాలయ్యే ఆ పండులో ఎన్ని అద్భుత ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. కేవలం గింజ కోసం పండును పారేయడం ఎంత పెద్ద పొరపాటో తెలుసా? ఆ చెట్టు ఇచ్చే గింజను మనం వేల రూపాయలు పోసి కొంటాం. కానీ అదే చెట్టు ఇచ్చే పండును మాత్రం కనీసం ఉచితంగా ఇచ్చినా తీసుకోము. పల్లెటూళ్లలో వేల టన్నుల కొద్దీ ఈ పండ్లు నేల రాలి కుళ్లిపోతుంటాయి. తీపి, వగరు కలగలిసిన రుచితో ఉండే ఈ పండును కేవలం ఒక వ్యర్థంలా చూడటం మన అవగాహన లోపమే. నిజానికి పోషకాహార నిపుణులు దీనిని ఒక 'సూపర్ ఫుడ్'గా అభివర్ణిస్తున్నారు. మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాల గనిగా పిలిచే పండే జీడి మామిడి పండు. జీడి పండులో విటమిన్ సి అపారంగా ఉంటుంది. నిమ్మ, నారింజ వంటి పండ్ల కంటే కూడా ఇందులో విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఈ పండును తీసుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల బారి నుండి తప్పించుకోవచ్చు. నేటి కాలంలో మహిళలు, గర్భిణీలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య రక్తహీనత. జీడి పండులో ఐరన్, కాపర్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. సహజ సిద్ధంగా రక్తాన్ని వృద్ధి చేసే గుణం ఈ పండుకు ఉంది. రోజూ ఈ పండును ఆహారంలో భాగంగా తీసుకుంటే రక్తహీనత సమస్య చాలా వరకు తగ్గుముఖం పడుతుంది. జీడి మామిడిలో ఫైబర్ (పీచు పదార్థం) అధికంగా ఉంటుంది. ఇది పొట్ట పనితీరును మెరుగుపరిచి మలబద్ధకం, గ్యాస్, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన స్నాక్. ఇది తిన్న వెంటనే కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, తద్వారా అనవసరమైన చిరుతిళ్లపై ఆశ కలగదు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. ముఖంపై ముడతలు, గీతలు రాకుండా నివారిస్తాయి. అలాగే ఇందులోని పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీడి పండు కొంచెం కషాయం లేదా వగరు రుచిగా అనిపించవచ్చు. కానీ దీనిని శుభ్రంగా కడిగి తీసుకోవడం వల్ల మన శరీరానికి అందే పోషకాలు అమూల్యం. కేవలం జీడిపప్పు కోసమే కాకుండా, ఆరోగ్యం కోసం ఈ అద్భుతమైన పండును కూడా ఆదరించండి. ప్రకృతి ఇచ్చిన ఈ సహజ ఔషధాన్ని ఇకపై నేలపాలు చేయకండి!

# ఆరోగ్యానికి మంచిదే కదా అని తినేస్తున్నారా.!



టమాటాలు నిత్యవసరమైనప్పటికీ, వాటి తొక్కపై పురుగుమందుల అవశేషాలు చేరే ప్రమాదం ఉంది. కేవలం నీటితో కడగడం సరిపోదు. ఉప్పునీటిలో 15-20 నిమిషాలు నానబెట్టి, బాగా రుద్దడం ద్వారా పురుగుల మందుల అవశేషాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. దాదాపు ప్రతి వంటింట్లోనూ టమాటాలను నిత్యం వాడతారు. అయితే, ఇటీవలి కాలంలో వ్యవసాయంలో పురుగుమందుల వాడకం పెరగడంతో, తొక్కతో తినే టమాటాలను సరిగ్గా శుభ్రం చేయడం అత్యవసరం. కేవలం నీటితో కడగడం వల్ల టమాటా తొక్కపై అంటుకున్న పురుగుమందుల అవశేషాలు పూర్తిగా తొలగిపోవు. టమాటా తొక్క సన్నగా, సున్నితంగా ఉండటం వల్ల రసాయనాలు సులభంగా అంటుకుంటాయి. ఈ రసాయన అవశేషాలను తగ్గించడానికి ఒక పద్ధతి ఉప్పునీటితో శుభ్రం చేయడం. టమాటాలను ఉప్పునీటిలో దాదాపు 15 నుండి 20 నిమిషాలు నానబెట్టాలి. ఉప్పులోని సహజ శుభ్రపరిచే లక్షణాలు పురుగుమందులను వదిలిస్తాయి. అనంతరం, శుభ్రమైన నీటితో కడిగి, చేతులతో సున్నితంగా రుద్దడం వల్ల మట్టి, దుమ్ము, బ్యాక్టీరియా తొలగిపోతాయి. టమాటాలను నిల్వ చేసిన తర్వాత లేదా ఉపయోగించే ముందు తప్పనిసరిగా కడగాలి. అయితే, వండడానికి ముందు టమాటాలను ఎక్కువసేపు నీటిలో నానబెట్టకూడదు, ఎందుకంటే ఇది వాటి ఆకృతిని ప్రభావితం చేయవచ్చు. టమాటాల్లో దెబ్బతిన్న భాగాలను ముందుగానే తొలగించడం మంచిది. ఒకవేళ మీరు పురుగుమందుల అవశేషాల గురించి మరింత ఆందోళన చెందుతుంటే, టమాటా తొక్క తీసి కూడా ఉపయోగించవచ్చు.

ఇది చర్మం నుండి ఉపరితల పురుగుమందుల అవశేషాలను చాలా వరకు తొలగించడానికి సహాయపడుతుంది. స్థానికంగా పండించిన టమాటాలు కొనుగోలు చేయడం ద్వారా పురుగుమందులకు గురయ్యే అవకాశాన్ని తగ్గించుకోవచ్చు. ఉప్పునీటి పద్ధతి ఉపరితల పురుగుమందులను మాత్రమే తగ్గిస్తుందని గుర్తుంచుకోవాలి. టమాటాలను పండించే సమయంలో వాటిలోకి చొప్పించిన (సిస్టమిక్) రసాయనాలను ఈ పద్ధతి పూర్తిగా తొలగించదు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో భాగంగా, వంటింట్లో ఇలాంటి చిన్న చిన్న శుభ్రపరిచే చర్యలు మీ కుటుంబ ఆరోగ్యంపై పెద్ద ప్రయోజనాలను కలిగిస్తాయి. టమాటా తొక్కలను ఉప్పుతో సరిగ్గా శుభ్రం చేయడం పురుగుమందుల అవశేషాలను తగ్గించడానికి ఒక సులభమైన, ప్రభావవంతమైన పద్ధతి.

# రాత్రిపూట భయంతో నిద్రపట్టడం లేదా.. వెల్లుల్లితో ప్రతికూల శక్తిని వెళ్లగొట్టండి..!

**రాత్రిసమయాల్లో ఉలిక్కిపడి లేస్తున్నారా.. భయపడి నిద్ర పట్టడం లేదా.. చిన్న అలికిడి అయితే బెంబేలెత్తుతున్నారా..!దిష్టి తగిలింమోనని భయపడుతున్నారా.  ఇలాంటి బాధలను కిచెన్? లో ఉండే వెల్లుల్లితో  పరిష్కరించవచ్చని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.  వెల్లుల్లితో దిష్టి నివారణ చర్యల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం. .**



చాలామంది  రాత్రి పూట ఉన్నట్టుండి భయపడి లేస్తారు.  ఇక వారికి నిద్రపట్టదు. భయ భయంగా గడుపుతుంటారు.  ఇక వారికి నిద్ర పట్టరు.  చిన్న అలికిడి అయితే బెంబేలెత్తుతారు.  ఇంట్లో పెద్దలు ఉంటే దిష్టి తగిలిందేమో.. దిష్టి తీయండంటూ ..ఇరుగుదిష్టి.. పొరుగుదిష్టి.. నీ దిష్టి.. నా దిష్టి.. ఊళ్లో వాళ్లందరి దిష్టీ పోవాలి.. తు తు తు!! అంటూ దిష్టి తీస్తారు.  ఇంట్లో ప్రతికూల శక్తి తాండవిస్తుంటే ఇలాంటి ఘటనలు జరుగుతాయి.  వెల్లుల్లితో ప్రతికూల శక్తిని తొలగించవచ్చని పండితులు చెబుతున్నారు. మనం దిష్టి ప్రభావంలో ఉన్నప్పుడు లేదా దేనికైనా భయపడినప్పుడు, తరచుగా రాత్రిపూట హఠాత్తుగా మేల్కొంటాము. ఆ తర్వాత, తిరిగి నిద్రపోవడం చాలా కష్టంగా ఉంటుంది. దీనికి కారణం పీడకలలు కావచ్చు, అవి మనల్ని ఎంతగానో కలవరపెడతాయి, దానివల్ల మనం సరిగ్గా నిద్రపోలేక, నిరంతరం ఏదో ఒక దాని గురించి ఆలోచిస్తూ ఉంటాము.

సాధరణంగా వెల్లుల్లిని రెసీపీల్లో కమ్మని వాసన... రుచికి వాడతారు. ఆయుర్వేదంలో కొన్ని ఔషధాల తయారీలో కూడా వాడుతారు.  అంతేకాదు ఆధ్యాత్మికంగా కొన్ని ప్రతికూల శక్తులను తొలగిస్తుందని పండితులు చెబుతున్నారు. రాత్రి సమయాల్లో భయపడుతూ.. నిద్ర లేచి .. ఇక నిద్రపట్టకపోతే ఆ ఇంట్లో ప్రతికూల శక్తి ఉందని పెద్దలు చెబుతారు.  అలాంటి  వాటిని వెలల్లితో తొలగిస్తారు.

వెల్లుల్లితో భయం తొలగించే విధానం రెండు వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీయాలి. వాటిని వాసన చూస్తూ దిండు కింద పెట్టి పడుకోవాలి.  వెల్లుల్లికి ఉండే ఘాటైన వాసన వలన ప్రతికూల శక్తి ఆ ప్రాంతంలోకి రాదు.. అప్పటికే ఉంటే అక్కడి నుంచి వెళుతుంది. అలా దిండుకింద ఉంచిన వెల్లుల్లి రెబ్బలను రాత్రంతా దిండుకింద అలానే ఉంచాలి.  పొద్దున్నే తెల్లవారిన తరువాత.. దంతాలను శుద్ధి చేసుకున్న తరువాత ఒక పాత్రలో నీళ్లు తీసుకొని అందులో ఈ రెండు వెల్లుల్లి రెబ్బలు వేయాలి. స్నానం చేసిన తరువాత ఆ నీటిలో చిటికెడు పసుపు కలిపి వేపచెట్టు కాని.. రావి చెట్టు కాని.. లేదా ఏదైనా పచ్చని చెట్టు మొదట్లో పోయాలి.  ఇలా కొంతకాలం చేస్తే రాత్రి పూట నిద్రలో  వచ్చే  చెడు ..భయంకర కలలు రావని చెబుతున్నారు.  దిష్టి వలన భయము తొలగి.. నిద్రలో ఉలిక్కిపడి లేవకుండా ఎంతో చక్కగా నిద్రపోయేందుకే అవకాశం ఉందని పండితులు చెబుతున్నారు.

## కిచెన్ క్లీన్‌గా.. ఆరోగ్యం సేఫ్‌గా: వంటగదిని బ్యాక్టీరియా ఫ్రీగా మార్చేయండి ఇలా!



వంటగది క్లీన్ గా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఫుడ్ తినడమే కాదు ఆ ఫుడ్ ని వండే కిచెన్ ని  కూడా మంచిగా ఉంచుకోవాలన్నమాట. కిచెన్ ని క్లీన్ గా ఉంచడానికి ఈ టిప్స్ పాటిస్తే హెల్తీగా, హ్యాపీగా ఉంటారు. ఉదయాన్నే స్నానం చేసి లేదా కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతనే వంటగదిలోకి వెళ్లాలి. ఇది అలవాటుగా మారితే చాలా అనారోగ్య సమస్యలను దూరం చేసుకున్నట్లే. స్టవ్ చుట్టూ క్లీన్ గా ఉండేలా చూసుకోవాలి. స్టవ్ మీద ఉండే మరకలను ఎప్పటికప్పుడు తుడిచి, శుభ్రం చేయాలి. వాటిని అలా వదిలేస్తే బాక్టీరియా పెరుగుతుంది. అది వండే వాటిలోకి చేరుతుంది. వంటచేసే చోట ఒక్కసారి వెనిగర్ చల్లి తుడిస్తే బాక్టీరియా చనిపోతుంది.

వంటగదిలోకి గాలి, వెలుతురు వచ్చేలా  చూసుకోవాలి. కిటికీలను తెరిచిన తర్వాత వంట మొదలుపెట్టాలి. కిచెన్ ని క్లీన్ చేసేందుకు వాడే కెమికల్ ని ఆహార పదార్థాలు, వంట దినుసులకు దూరంగా పెట్టాలి. వంటగదిని ప్రతిరోజూ క్లీన్ చేయాలి. వారానికి ఒకసారి వస్తువులన్నీ తీసి, వాటిని శుభ్రం చేసిన తర్వాత సర్దాలి.

# టీమిండియాకు ఎదురుదెబ్బ.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు బుమ్రా కష్టమే!

- మోకాలి గాయంతో శ్రీలంక టెస్టు సిరీస్‌కు బుమ్రా దూరం
- ఇంగ్లండ్ పర్యటనలో అయిన గాయం నుంచి ఇంకా కోలుకోని బుమ్రా!
- వైద్యుల సూచనతో విశ్రాంతికి మొగ్గుచూపిన బీసీసీఐ
- బుమ్రా స్థానంలో అకిబ్ నబీని తీసుకునే అవకాశం
- ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు ప్రధాన పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు దూరమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎడమ మోకాలిలో అసౌకర్యంతో బాధపడుతున్న అతనికి పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరింత సమయం అవసరమని బీసీసీఐ వైద్య బృందం భావిస్తోంది. దీంతో ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న ఈ కీలక సిరీస్‌కు బుమ్రా సేవలు కోల్పోవడం దాదాపు ఖాయమైంది.

వివరాల్లోకి వెళ్తే, గత నెల ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో బుమ్రా గాయపడ్డాడు. జులై 19న కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా అతని ఎడమ మోకాలికి దెబ్బ తగలడంతో వాపు వచ్చింది. అప్పటి నుంచి అతను బౌలింగ్‌కు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు)లో ఉన్న బుమ్రా, ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. “ఇప్పుడే అతడిని ఆడిస్తే గాయం తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే, బుమ్రా పూర్తిగా కోలుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ నేపథ్యంలో శ్రీలంక పర్యటనకు అతను దూరంగా ఉండొచ్చు” అని ఓ అధికారి ఐఏఎన్ఎస్‌కు తెలిపారు.వాస్తవానికి, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్టు జట్టుకు బుమ్రాను ఎంపిక చేసినప్పటికీ, ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే తుది జట్టులో ఉంటాడని సెలక్టర్లు స్పష్టం చేశారు. ఇప్పుడు అతను దూరం కానుండటంతో, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతని స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని ప్రకటించనుంది. జమ్మూ కశ్మీర్ సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అకిబ్ నబీ ఈ రేసులో ముందున్నాడు. ఇటీవల రంజీ ట్రోఫీలో 60 వికెట్లతో సత్తాచాటిన నబీ, ఇండియా-ఏ తరఫున శ్రీలంక పర్యటనలోనూ రాణించాడు.

బుమ్రా గైర్హాజరీతో భారత పేస్ బౌలింగ్ విభాగంలో మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ మాత్రమే మిగిలారు. భారత జట్టు ఆగస్టు 4న శ్రీలంకకు బయలుదేరి వెళ్లనుంది. అక్కడ ఆగస్టు 7 నుంచి 9 వరకు కొలంబోలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది. అనంతరం గాలే వేదికగా ఆగస్టు 15న తొలి టెస్టు, కొలంబోలో ఆగస్టు 23 నుంచి రెండో టెస్టు జరుగుతాయి.

# కెప్టెన్‌గా తిలక్ వర్మ.. దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ జట్టు ఇదే!

- దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ కెప్టెన్‌గా తిలక్ వర్మ ఎంపిక
- ఆంధ్ర ఆటగాడు రికీ భుయ్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు
- గత రంజీ సీజన్ టాప్ స్కోరర్ స్మరణ్, కరుణ్ నాయర్‌కు జట్టులో చోటు
- గతేడాది ఫైనలిస్ట్ కావడంతో నేరుగా సెమీఫైనల్‌కు అర్హత
- ఈ నెల 23 నుంచి బెంగళూరు వేదికగా ఈ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ దులీప్ ట్రోఫీ కోసం సౌత్ జోన్ తమ జట్టును ప్రకటించింది. భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్, హైదరాబాద్ యువ సంచలనం తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆంధ్ర జట్టుకు చెందిన సీనియర్ బ్యాటర్ రికీ భుయ్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 10 వరకు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది. నేడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీశ్ బాబు నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఆంధ్ర మాజీ రంజీ ఆటగాడు ఆర్వీ చంద్రమౌళి ప్రసాద్ ఈ సెలక్షన్ ప్యానెల్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సమావేశంలో సౌత్ జోన్‌లోని ఏడు సభ్య సంఘాలైన ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, గోవా, పాండిచ్చేరి, కేరళ ప్రతినిధులు పాల్గొన్నారు. జట్టుకు హెడ్ కోచ్‌గా ఆంధ్రకు చెందిన అనుభవజ్ఞుడైన లెవల్ 2 కోచ్ ఎంఎన్ విక్రమ్ వర్మను నియమించారు.

15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో యువత, అనుభవం చక్కగా మేళవించారు. భారత జట్టుకు ఆడిన వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కింది. 2025/26 రంజీ ట్రోఫీ సీజన్‌లో 950 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన కర్ణాటక యువ ఆటగాడు ఆర్. స్మరణ్, హైదరాబాద్‌కు చెందిన కె. హిమతేజ వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లను ఎంపిక చేశారు. ఇటీవలే జింబాబ్వేపై 3-0తో టీ20 సిరీస్ గెలిచిన భారత జట్టులో తిలక్ వర్మ సభ్యుడిగా ఉన్నాడు.శ్రీలంక ‘ఎ’తో సిరీస్ గెలిచిన భారత ‘ఎ’ జట్టులో సభ్యులుగా ఉన్న షేక్ రషీద్ (ఆంధ్ర), ఎన్. జగదీశన్ (తమిళనాడు) కూడా ఈ జట్టులో ఉన్నారు. వికెట్ కీపింగ్ బాధ్యతలను జగదీశన్ నిర్వర్తించనున్నాడు. గోవా బ్యాటర్ అభినవ్ తేజ్రానా కూడా జట్టులో స్థానం సంపాదించాడు.

గత ఎడిషన్‌లో సౌత్ జోన్ ఫైనల్‌కు చేరి సెంట్రల్ జోన్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా ఈసారి నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఆగస్టు 30న బీసీసీఐ సీఓఈ గ్రౌండ్ 2లో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌లో క్వార్టర్‌ఫైనల్ 2 విజేతతో సౌత్ జోన్ తలపడుతుంది.

బౌలింగ్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. స్పిన్ బాధ్యతలను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్, లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్ పంచుకోనున్నారు. పేస్ విభాగంలో కె. సాయితేజ, త్రిపురాన విజయ్, విద్వత్ కావరప్ప, ఎం.డి. నిదీశ్ ఉన్నారు.

**సౌత్ జోన్ జట్టు:**

ఎన్. తిలక్ వర్మ (కెప్టెన్), రికీ భుయ్ (వైస్ కెప్టెన్), అభినవ్ తేజ్రానా, షేక్ రషీద్, కె.ఎం. హిమతేజ, ఆర్. స్మరణ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), కరుణ్ నాయర్, తనయ్ త్యాగరాజన్, శ్రేయస్ గోపాల్, కె. సాయితేజ, టి. విజయ్, విద్వత్ కావరప్ప, హెచ్. అమన్ ఖాన్, ఎం.డి. నిదీశ్.

# నా లక్ష్యం అది కాదు.. ఇప్పుడు కేవలం దాని కోసమే ఆడుతున్నా: భువనేశ్వర్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ తన కెరీర్, భవిష్యత్తు ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావాలన్నదే ఇప్పుడు తన ప్రధాన లక్ష్యం కాదని, కేవలం ఆటపై ఉన్న ప్రేమతోనే క్రికెట్ కొనసాగిస్తున్నానని స్పష్టం చేశాడు. భారత జట్టుకు దూరమైన జీవితంతో తాను సంతృప్తిగా ఉన్నానని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు.36 ఏళ్ల భువనేశ్వర్ చివరిసారిగా 2022లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకు 21 టెస్టులు, 121 వన్డేలు, 87 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున ఆడి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఆర్‌సీబీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. “దేశం తరఫున ఆడాలన్న నా కల ఇప్పటికే నెరవేరింది. ఇప్పుడు మళ్లీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. మళ్లీ అవకాశం వస్తే గొప్ప విషయమే. కానీ, దానికోసం ఒత్తిడికి గురికావడం లేదు. ప్రస్తుతం నేను ఆడుతున్నది కేవలం ఆటపై ఉన్న ఇష్టం, క్రమశిక్షణతోనే” అని వివరించాడు. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్, యూపీ టీ20 లీగ్‌లలో ఆడుతూ ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటున్నట్లు తెలిపాడు.జట్టులో చోటు కోల్పోయినందుకు తనకెలాంటి పశ్చాత్తాపం లేదని, ఈ విషయంలో తన కుటుంబం అందించిన మద్దతు ఎంతో కీలకమని భువీ పేర్కొన్నాడు. “ఇంట్లో మేము క్రికెట్ గురించి అస్సలు మాట్లాడుకోము. జట్టులో నా స్థానం గురించి, నన్ను ఎందుకు ఎంపిక చేయలేదనే చర్చలు ఉండవు. క్రీడల్లో తరాల మార్పు సహజమని నేను అర్థం చేసుకున్నాను. ఈ పరిస్థితిని ఎదుర్కొన్న మొదటి ఆటగాడిని నేను కాదు, చివరివాడినీ కాను. అందుకే నేను ఉన్న స్థితిలో సంతోషంగా ఉన్నాను” అని అన్నాడు. భారత్‌లో ఫాస్ట్ బౌలింగ్ విప్లవానికి ఐపీఎల్‌తో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, మాజీ కోచ్ రవిశాస్త్రిలే కారణమని భువనేశ్వర్ ప్రశంసించాడు. “భారత పేస్ దళాన్ని నిర్మించాలనే స్పష్టమైన విజన్‌తో కోహ్లీ, శాస్త్రి పనిచేశారు. విదేశీ పర్యటనలకు ముందు స్వదేశంలో కూడా పేసర్లకు అనుకూలించే పిచ్‌లను తయారు చేయించి మమ్మల్ని సిద్ధం చేశారు. అలాంటి చిన్న నిర్ణయాలే పెద్ద మార్పులకు కారణమయ్యాయి” అని గుర్తుచేసుకున్నాడు. తన చిన్నతనంలో మీరట్‌లోని అకాడమీలో సీనియర్ అయిన ప్రవీణ్ కుమార్ బౌలింగ్‌ను చూసి ఎంతో నేర్చుకున్నానని, అతని బౌలింగ్ శైలి తనపై చాలా ప్రభావం చూపిందని భువనేశ్వర్ చెప్పుకొచ్చాడు.



## దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపు తోంది

# ఆపుకుందామన్నా ఆపుకోలేకపోయిన జాన్వీ చివరికిలా



టాలీవుడ్ లో దేవర, పెద్ది సినిమాల తర్వాత కోలీవుడ్ పై దృష్టి సారించింది జాన్వీకపూర్. అక్కడ తన మొదటి ప్రాజెక్ట్ ప్రకటన ఉంటుందని ప్రచారం సాగుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న తన ఫ్యాన్స్ కోసం జాన్వీ ట్రీట్ ఆగడం లేదు. అందాల భామ జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో కావాల్సినంతా వినోదం పంచుతున్నారు. తన లేటెస్ట్ ఫోటోషూట్లు, అవుట్‌ఫిట్లతో అభిమానులను నిరంతరం అలరించే ఈ బ్యూటీ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కొన్ని క్యూట్ అండ్ స్టైలిష్ ఫోటోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ ఫోటోలను షేర్ చేస్తూ జాన్వీ కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా క్యాప్షన్ రాసుకొచ్చారు. నేను ఆపుకుందామనే ప్రయత్నించాను.. కానీ ఈ పిక్స్ చాలా క్యూట్‌గా ఉండటంతో పోస్ట్ చేయకుండా ఉండలేకపోయాను! అంటూ దిష్టి తగలకుండా దిష్ఠి కన్ను ఎమోజీని క్యాప్షన్‌గా జోడించారు. ముఖ్యంగా ఈ ఫోటోషూట్ లో ఆకుపచ్చ రంగు దుస్తుల్లో జాన్వీ మెరిసిపోతున్న తీరు చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఈ పోస్ట్ చూసిన సినీ సెలబ్రిటీలతో పాటు లక్షలాది మంది అభిమానులు కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని కురిపిస్తున్నారు. ప్రముఖ నటి సోనమ్ బాజ్వాతో పాటు పలువురు డిజైనర్లు, శ్రేయోభిలాషులు జాన్వీ అందాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు పెట్టారు. బార్బీ డాళ్‌లా ఎంతో క్యూట్‌గా, ఎలిగెంట్‌గా ఉన్నారు! అంటూ ఫ్యాన్స్ క్యూట్ జాన్వీ లుక్స్‌పై ఈలలు వేస్తున్నారు.

మరోవైపు కామెంట్ సెక్షన్‌లో అభిమానుల హడావుడి మామూలుగా లేదు. చాలామంది నెటిజన్లు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఈ చిన్నారికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ సుదీర్ఘమైన మెసేజ్‌లు పోస్ట్ చేశారు. అలాగే పాపులర్ ఫ్యాన్స్ గ్రూప్స్ లలో కూడా పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తూ ఈ పోస్ట్‌ను సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడానికి పోటీ పడ్డారు.

ప్రస్తుతం ఈ పోస్ట్‌కి 4 లక్షలకు పైగా లైకులు, వేల సంఖ్యలో కామెంట్లు వచ్చి చేరుతుండటంతో జాన్వీ కపూర్ పిక్స్ నెట్టింట కాక రేపుతున్నాయి. సినిమా ఆఫర్లతో ఎంత బిజీగా ఉన్నా.. ఇలాంటి సరదా ఫోటోలతో అభిమానులకు నిరంతరం టచ్‌లో ఉండటం జాన్వీకే చెల్లిందని కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే పెద్ది తర్వాత జాన్వీ కపూర్ నటించే సినిమాలకు సంబంధించిన వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965